RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం

రంగారెడ్డి: ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 152 శుక్రవారం 20-6-2025 పేజీలు : 08

**విలేకరులు కావలెను**

నేటి సత్యం పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

### త్వరలో ఇద్దరు

# సిఎంల భేటీ

- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- బనకచర్లపై ఆందోళనలు కేంద్రమంత్రికి వివరించిన సిఎం బృందం
- తెలంగాణకు అన్యాయం జరగనివ్వనని పాటిల్ అభయం
- త్వరలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ కేంద్రమంత్రిని కలిసివచ్చిన అనంతరం మీడియాకు వెల్లడించిన మంత్రి ఉత్తమ్
- రాష్ట్ర ప్రయోజనాలపై రాజీ పడబోమని కేంద్రమంత్రికి స్పష్టం



ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీ ఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఎపి చెబుతోందని, జీడబ్ల్యూడిటి -1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు.సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే%2014 ఎపి పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్లో చర్చించి అనుమతి పొందాలని బనకచర్ల విషయంలో ఎపి వాటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి సిఎం రేవంత్ తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్‌శక్తి మంత్రితో సిఎం పేర్కొన్నారు.ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి

మిగతా 2లో

హైదరాబాద్: గోదావరి బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి త్వరలో ఇరు రాష్ట్రాల సిఎంలతో భేటీ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ హామీనిచ్చారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. అంతకుముందు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఎపి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలి టీ రిపోర్టును తిరస్కరించాలని జలశక్తి మంత్రి సీ ఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీ టి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గో దావరి జలవివాదాల ట్రిబ్యునల్-1980 (జీడబ్ల్యూడిటీ),ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం- 2014 లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు ఫిర్యాదు చేశా రు.




### మౌనమే ఆయుధం .. అనివార్య స్థితి

## ఎవరి పక్షం తగదు

2లో

- ఇక్కడ మిత్రుడి మిత్రుడే శత్రువే
- దేశ ప్రయోజనాలే ఇప్పుడు కీలకం
- గతంలో గల్ఫ్ యుద్ధం ఒక అనుభవం
- ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ముదిరిన వివాదాలు
- జోక్యం చేసుకుంటున్న అమెరికా, రష్యా
- మౌనంగా ఉండటమే భారత్ నయా వ్యూహం

## కలిసి మాట్లాడుకుందాం




2

- ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం?
- కొత్త ట్రిబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు
- సముద్రంలోకలిసే నీళ్లు వాడుకుంటే అభ్యంతరం ఎందుకు
- ఎపి సిఎం చంద్రబాబు

## జలదోపిడీని అడ్డుకోలేక రేవంత్ అబద్ధాలు



2లో

- ఏ ప్రాజెక్టు ఏ బేసిన్‌లో ఉందో కూడా రేవంత్‌కు తెలియదు
- కాళేశ్వరానికి కేబినెట్ ఆమోదం లేదనడం దుర్మార్గం మీడియా
- సమావేశంలో బిఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు



2లో

## మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్

### నిరూపిస్తే

## రాజకీయాల నుంచి తప్పుకుంటా



కాళేశ్వరం వంటి పెద్ద ప్రాజెక్టు నిర్మాణం కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం కట్టారని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కేబినెట్ లో చర్చించకుండా ఏ నిర్ణయం తీసుకోలేదని, ఒక వేళ నిర్ణయం తీసుకున్న కేబినెట్ ఆమోదం తీసుకుంటారని, తాను బీజేపీ ఎంపీగా

మిగితా 2లో



## విమాన ప్రమాదంలో 211 మృతుల గుర్తింపు

ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో 270 మంది చనిపోయారు. వారిలో 211 మంది బాధితులను వారి డిఎన్ఎ మ్యాచింగ్‌తో గుర్తించారు. కాగా భౌతికకాయాలలో 189 వారి సంబంధికులకు అప్పగించారు. వాస్తవానికి 242 మంది ప్రయాణికులతో లండన్‌కు బయలుదేరిన ఏఐ 171 విమానం అహ్మదాబాద్‌లోని మెడికల్ కాంప్లెక్స్‌పై జూన్ 12న కూలింది. విమానంలో ప్రయాణించిన ఒక్కరు తప్ప అంతా చనిపోయారు. అది కూలినప్పుడు నేలపైన ఉన్న 29 మంది కూడా మరణించారు. ప్రస్తుతం గుర్తించిన 189 మంది బాధితులలో 142 భారతీయులవి, 32 బ్రిటిష్ పౌరులవి, ఏడుగురు పోర్చుగీస్, ఒకరు కెనడాకు చెందిన వారివి. నేలపై మరణించిన వారిలో ఏడుగురి భౌతిక కాయాలను కూడా వారి బంధువులకు అప్పగించినట్లు అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ జోషి విలేకరులకు తెలిపారు.

## నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు



2లో

RNI : TGTEL/25/A1015

నేటి సత్యం

శుక్రవారం 20 జూన్ 2025

# త్వరలో ఇద్దరు సిఎంల భేటీ

అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఎపి చేపట్టిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఫిర్యాదు చేశారు.జీడబ్ల్యూడిటి -1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని, తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సిఎం వివరించారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించ కుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్రమంత్రిని సిఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఎపి భావిస్తుంటే పోలవరం -బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చేఇచ్ఛంపల్లి-నాగార్జునసాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సిఎం, మంత్రి ఉత్తమ్‌లు తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ -2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌లు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సిఎం రేవంత్ కేంద్రమంత్రి పాటిల్‌కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్రమంత్రికి సిఎం రేవంత్ స్పష్టం చేశారు.1500 టిఎంసిలను వాడుకునేలా అనుమతులు ఇవ్వండి%తెలంగాణకు గోదావరి నదిలో 1,000 టిఎంసిలు, కృష్ణానదిలో 500 టిఎంసిలు మొత్తంగా 1,500 టిఎంసిల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసి) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టిఎంసిల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని ఆ తర్వాత ఎపి చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.అన్ని ప్రాజెక్టుల నీటి కేటాయింపులను వెంటనే మంజూరు చేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్‌శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరు -రంగారెడ్డి, సమ్మక్క -సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్రమంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌కు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం బనకచర్ల విషయంలో తెలంగాణకు న్యాయం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. లేనిపక్షంలో సుప్రీంకోర్టుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. బనకచర్లకు సంబంధించిన డిపిఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని, త్వరలోనే ఎఫెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఎపి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతుందని, అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణకు అన్యాయం

జరిగిందని, బనకచర్ల పునర్విభజన చట్టానికి పూర్తి విరుద్ధమని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. కేంద్రమంత్రి కూడా తెలంగాణకు అన్యాయం జరిగిందని చెప్పారని మంత్రి పేర్కొన్నారు. దీంతోపాటు మూసీ పునరుజ్జీవనానికి నిధులివ్వాలని కోరినట్లు మంత్రి చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసి మాట్లాడుకుందాం

ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదని, కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని చంద్రబాబు ప్రశ్నించారు. గురువారం అమరావతి సచివాయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు. మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు.కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందామని సూచించారు. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు తాను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని చంద్రబాబు అన్నారు. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని మఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. గోదావరిలో నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు.బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు : తెలంగాణ పై భాగంలో ఉందని, కింద ఉన్న ఏపీ నీళ్లు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటామంటే రాద్ధాంతాలు, అభ్యంతరాలు ఎందుకు అని అడిగారు. తెలంగాణలోనూ ప్రాజెక్టులు కట్టాలని, ప్రజలు, రైతులు అందరూ బాగుండాలని కోరుకుంటాను కానీ ప్రజా ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనవసరంగా గొడవలు చేసి ప్రజలను మభ్యపెట్టొద్దని రెండు రాష్ట్రాల నాయకులకు చంద్రబాబు సూచించారు. బనకచర్లతో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు.

కాగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు మూడు విధాలుగా ముందుకు వెళతామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రధాని సహా కేంద్రమంత్రులను కలిసి దీనిపై అభ్యంతరాలు చెబుతామన్నారు. కిషన్‌రెడ్డి కూడా తమతో కలిసి రావాలన్నారు. నాడు కేసీఆర్, జగన్ కలిసి రాయలసీమకు గోదావరి నీళ్లు తరలిస్తామన్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను హరించేలా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# మౌనమే ఆయుధం .. అనివార్య స్థితి ఎవరి పక్షం తగదు

మధ్య ప్రాచ్యంలో రగిలిన మారణ హోమంతో ప్రపంచం దద్దరిల్లిపోతోంది. ఇరుగు పొరుగు దేశాల ఘర్షణకు మద్దతు, వ్యతిరేకతలతో ప్రపంచ దేశాలు భిన్న ధ్రువాలుగా అవతరిస్తుంటే.. వర్ధమాన దేశాలు ప్రశాంతతను కోరుకొంటున్నాయి. ఆధిపత్యం కోసం అగ్రరాజ్యాలు పొరుగు దేశాల మధ్య ఆజ్యం పోస్తున్న తరుణంలో.. ప్రశాంత జీవనానికి కట్టుబడిన భారతదేశం ఆలోచన, వ్యూహం, విధి విధానాలపై యావత్ దేశ ప్రజలు తర్జన భర్జన పడుతున్నారు. తాజాగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం అనివార్యమవుతున్న స్థితిలో.. మనం ఏ పక్షం? ఆ గట్టున ఉంటావా? నాగన్న.. ఈ గట్టున ఉంటావా? అని దేశాధినేత నరేంద్ర మోదీని ప్రశ్నించేవారున్నారు. కానీ, దేశ ప్రయోజనార్థం భారత్ ఏ పక్షం ఉంటుంది? యుద్ధమా? శాంతా? ఇందుకు ఏ నిర్ణయాలు తీసుకుంటుందనేది అర్థంకాని పరిస్థితి నెలకొంది..

గత వారం ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసినప్పుడు, ఎవరో ఒకరి పక్షాన నిలబడాలి. ఈ ఘర్షణ ఎటు దారి తీస్తుంది? ఏదోక దేశం పక్షం మద్దతు పలకటం భారత్‌కు అంత సులువైన విషయం కాదు. కానీ, దాదాపు నెలరోజుల కిందట, పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలపై దాడి చేసినప్పుడు భారత్‌కు ఇజ్రాయెల్ బహిరంగంగానే మద్దతు ఇచ్చింది. అసలు భారత్ దాడిని ఇజ్రాయెల్ ఎందుకు సమర్థించింది. ఎందుకంటే, ఇజ్రాయెల్‌ను ఒక దేశంగా పాకిస్తాన్ ఇంకా అంగీకరించలేదు. మరోవైపు సరిహద్దు దేశం ఇరాన్‌తో పాకిస్థాన్‌కు అనుబంధం ఉంది. ఈ క్రమంలోనే ఇరాన్‌పై వ్యతిరేకతతో భారత్ చర్యలకు ఇజ్రాయెల్ మద్దతు తెలిపింది. కానీ, పాకిస్థాన్‌కు అమెరికాతో అనుబంధం తీరనిది. ఈ స్థితిలో ఇరాన్‌తోనూ పాకిస్థాన్‌ది వీడలేని బంధం. ఇక భారత్ విషయానికి వస్తే.. అమెరికాతో అనుబంధాన్ని తెంచుకోలేని స్థితికి చేరింది. అమెరికా ఎవరికి సపోర్ట్ చేస్తే.. అదే మాట మాట్లాడాలి. వాస్తవానికి భారత్ ఇరాన్‌ను వ్యతిరేకించాలి. కానీ.. ఇరాన్‌తోనూ భారత్‌కు సత్సంబంధాలు ఉన్నాయి. అంటే అమెరికాకు వ్యతిరేక దేశం, పాకిస్థాన్ మిత్రదేశం ఇరాన్.. భారత్‌కూ మిత్రదేశమే. ఇరాన్‌కు బద్ధ శత్రువు ఇజ్రాయెల్ కూడా ఇండియాకు మిత్రపక్షమే. ఇలాంటి అనుబంధాల నేపథ్యంలో భారత్ తక్షణమే ఏ నిర్ణయం తీసుకోలేకపోతుందనేది వాస్తవం. అందుకే మధ్యేయ మార్గాన్ని మహాయుధంగా భారత్ భావిస్తోంది. ఇజ్రాయెల్ విషయంలో భారత్ మరింత ఉదారంగా ఉంది. గత వారం రోజుల్లో జరిగిన ఘటనలు పరిశీలిస్తే ఇజ్రాయెల్ వైపు భారతదేశం ఎక్కువగా మొగ్గు చూపినట్టు అర్థమవుతోంది. ఉదాహరణకు, గాజాలో తక్షణ కాల్పుల విరమణకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూన్ 12న ఓటింగ్ నిర్వహించింది. 149 దేశాలు కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేశాయి. 12 దేశాలు కాల్పుల విరమణకు వ్యతిరేకంగా ఓటు వేశాయి. 19 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఈ 19 దేశాలలో భారత్ కూడా ఒకటి. ఈ 19 దేశాలను పరిశీలిస్తే, భారత్ మినహా పనామా, దక్షిణ సూడాన్, టోగో, మలావి వంటి ఇతర దేశాలకు ప్రపంచ రాజకీయాల్లో పెద్దగా ప్రాముఖ్యత లేదు. కాల్పుల విరమణకు వ్యతిరేకంగా ఓటు వేసిన 12 దేశాల్లో అమెరికా కూడా ఉంది. కానీ ఫిజి, పపువా న్యూ గినియా, టోంగా వంటి మిగిలిన 11 దేశాలు అంతర్జాతీయ వేదికలపై పెద్దగా ప్రభావం చూపలేవు. అయితే, కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేసిన 149 దేశాలలో, దాదాపు అన్ని ముఖ్యమైన దేశాలు ఉన్నాయి. చైనా, జపాన్ నుంచి యూరప్ వరకు మొత్తం ఇందులో ఉన్నాయి. కానీ, భారత్ ఈ ముఖ్యమైన దేశాల్లో లేదు. అయితే, భారత్ సభ్యుడిగా ఉన్న ప్రపంచ సంస్థల్లో ఇజ్రాయెల్ విషయానికి వస్తే, భారత్ భిన్నంగా వ్యవహరిస్తోంది.షాంఘై సహకార సంస్థ (షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్) ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని ఖండిస్తూ జూన్ 14న ఒక ప్రకటన విడుదల చేసింది. భారత్ కూడా ఎస్‌సీఓలో సభ్యదేశంగా ఉంది. కానీ, ఎస్‌సీఓ ప్రకటనలో భారత్ భాగం కాదని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అదే రోజు ఒక ప్రకటన విడుదల చేసింది. మరోవైపు, భారత్‌కు బ్రిక్స్‌లో సభ్యత్వం ఉంది. దాదాపు అన్ని బ్రిక్స్ దేశాలు ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని ఖండించాయి. కానీ, భారత్ తటస్థంగా ఉంది. యూఎన్‌జీఏలో కూడా, దాదాపు అన్ని బ్రిక్స్ సభ్యదేశాలు గాజాలో తక్షణ కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేశాయి. ఆ ఓటింగ్‌కు దూరంగా ఉన్న బ్రిక్స్ సభ్య దేశాలు భారత్, ఇథియోపియా. క్వాడ్‌ను చైనా వ్యతిరేక సమూహంగా చూస్తారు. ఇందులో జపాన్, భారత్, ఆస్ట్రేలియా, అమెరికా ఉన్నాయి. ఇందులో కూడా, జపాన్, ఆస్ట్రేలియా యూఎన్‌జీఏలో కాల్పుల విరమణకు మద్దతుగా ఓటు వేశాయి. ఇలాంటి పరిస్థితుల్లో, భారత్ వైఖరిపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సంక్షోభ సమయాల్లో మౌనం నుంచి లాభాలే కాదు అనేక అర్థాలు తీసుకోవచ్చు. మోదీ నాయకత్వంలో దౌత్యపరంగా భారత్‌పై విశ్వాసం పెరిగింది. ఈ నిర్ణయం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. భారత్ సంప్రదాయికంగా పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, గల్ఫ్ అరబ్ దేశాలు, ఇరాన్ మధ్య సమతుల్య వైఖరిని కొనసాగిస్తోంది. ఇది అందరితోనూ సమానంగా అని కాదు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో చర్చల తర్వాత ప్రధాని మోదీ చెప్పిన దానిని బట్టి చూస్తే.. ఇజ్రాయెల్‌కు స్పష్టమైన మద్దతు ఇవ్వలేదు. అలా అని ఇజ్రాయెల్ దాడిని ఖండించనూలేదు. రష్యాతో భారత్‌కు చారిత్రక స్నేహం ఉంది. కానీ, అది రష్యా ఇజ్రాయెల్‌ను బహిరంగంగా విమర్శిస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని రష్యా విదేశాంగ మంత్రి ఖండించారు. ఉద్రిక్తతలను తగ్గించేందుకు సాయం అందిస్తామని చెప్పారు.ఇరాన్‌తో స్నేహాన్ని తార్కిక ముగింపునకు తీసుకెళ్లడానికి భారత్ చాలా కాలంగా సంకోచిస్తోంది. 1991లో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పుడు, ప్రపంచం కొత్త మలుపు తీసుకుంది. అమెరికాతో భారత్ సంబంధాలు బలోపేతం కావడం కూడా భారత్‌ను ఇరాన్‌కు దగ్గర కాకుండా నిరోధించాయి. 1990లో భారతదేశ ఆర్థిక సంక్షోభానికి అంతర్జాతీయంగా కొన్ని కారణాలు ఉన్నాయి. 1990లో ప్రారంభమైన గల్ఫ్ యుద్ధం భారత్‌పై ప్రత్యక్షంగా ప్రభావం చూపింది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగాయి. ఆ ప్రభావం భారత్‌పై పడింది. చమురు ధరల పెరుగుదల, దిగుమతుల పరిమాణం పెరగడంతో 1990-91లో పెట్రోలియం దిగుమతి బిల్లు 200 కోట్ల డాలర్ల నుంచి 570 కోట్ల డాలర్లకు పెరిగింది. ఈ స్థితిలో మిత్రబేధం, మిత్ర లాభం పరిణామాలు బేరీజు వేసుకునే భారత్ మౌన ముని దీక్ష పట్టిందని విశ్లేషకుల అంచనా.

# జలదోపిడీని అడ్డుకోలేక రేవంత్ అబద్ధాలు

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి రాష్ట్రం గురిం చి, రాష్ట్రంలోని ప్రాజెక్టుల గురించి అసలు అవగాహన లేదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు విమర్శించారు. సచివాలయంలో బనకచర్ల ప్రాజెక్టు పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తూ దేవాదుల, బనకచర్ల ఏ బేసిన్లో ఉందని ఉత్తమ్ కుమార్‌ను అడిగారని, దీనిని బట్టి రేవంత్ కు తెలంగాణ ప్రాజెక్టుల మీద కనీస అవగాహన లేదన్నారు. 23 ఏళ్ల క్రితం గోదావరి బేసిన్‌లో ప్రారంభమైన దేవాదుల వివరాలే తెలియని సీఎం ఇక ఢిల్లీకి వెళ్ళి, సుప్రీంకోర్టుకు వెళ్ళి ఏపీ ప్రాజెక్టుల మీద కొట్లాడతాననడం హాస్యాస్పదమన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో హరీష్ రావు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ కు బేసిక్స్ తెలియవని, బేసిన్స్ తెలియవని హరీశ్ రావు అన్నారు. దేవాదుల ఏ బేసిన్ లో ఉందో రేవంత్ కు తెలియదని, ముఖ్యమంత్రి అశ్రద్ధ నిన్న బయటపడిందని విమర్శించారు.బనకచర్లపై రేవంత్ అసత్యాలు చెప్పారని, ఆంధ్రా దోపిడి అడ్డుకోమంటే తమపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు జల దోపిడిని అడ్డుకోమంటే సమావేశం పెట్టి మరీ అబద్దాలు చెప్పారని తెలిపారు. కాళేశ్వరానికి కేబినెట్ ఆమోదం లేదని ప్రకటించడం దుర్మార్గం అని, కేబినెట్ భేటీ గ్రీన్ సిగ్నల్ వచ్చాకే ప్రాజెక్టుపై ముందుకు వెళ్లామని, తమపై ఏదోక రకంగా బురద జల్లడం తప్ప మరేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నారు. కృష్ణా బేసిన్‌లో రాష్ట్రానికి 763 టిఎంసిల వాటా దక్కాలని బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ముందు కేసీఆర్ పోరాడితే రేవంత్ మాత్రం 500 టిఎంసి లు ఇస్తే చాలు అంటున్నారని, దీనివల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున బనకచర్ల ప్రాజెక్ట్ ఆపడానికి సహకరిస్తామని చెప్పారు. అసెంబ్లీలో తీర్మానం చేస్తే తామ మద్దతిస్తామన్నారు. బనకచర్లపై సర్కార్ ను నిద్ర లేపింది బీఆర్ఎస్ అని, తాను ప్రశ్నిస్తేనే సీఎం ఢిల్లీకి లేఖలు రాశారని హరీష్‌రావు చెప్పారు. గోదావరిలో 968 టీఎంసీలు కాదని, కేసీఆర్ 1900 టీఎంసీలు అడిగారని, రేవంత్ 1000 టీఎంసీలు చాలంటున్నారని, వెయ్యి టీఎంసీలు ఇచ్చి బనకచర్ల కట్టుకోవచ్చని రేవంత్ అంటున్నారని అన్నారు.చంద్రబాబు దయాదాక్షిణ్యాల మీద ఆధారపడడం ఏంటి ? చంద్రబాబు మనకు నీళ్లు ఇచ్చేదేంటి.? తెలంగాణకు గోదావరిలో 946 టీఎంసీలకు సీడబ్ల్యూసీ అనుమతి ఇచ్చింది. మరో 20 టీఎంసీలు సూత్రప్రాయంగా ఆమోదించిందని చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు మీద ఆంధ్రప్రదేశ్ ఆరు నెలల నుండి పనిచేస్తుంటే, కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాల రాస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిని కలుస్తూ కేంద్ర జల మంత్రిని కలుస్తూ ఆంధ్రప్రదేశ్ ముందుకు పోతుంటే అమాయకంగా ముఖ్యమంత్రి బనకచర్ల ఏ బేసిన్‌లో ఉందని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన సలహాదారుడు ఆదిత్యా దాస్ బనకచర్ల ప్రకాశం జిల్లాలో ఉంది అంటారని, అది ఉన్నది నంద్యాల జిల్లాలో అని, ముఖ్యమంత్రి అట్లంటే ఆయన సలహాదారుడు అంతకంటే గొప్ప ఘనుడుగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే 968 టీఎంసీలు కేటాయిస్తూ జీవోలు ఇచ్చారని, కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ 968 లో 946 టీఎంసీలకు అన్ని అనుమతులు సాధించామని గుర్తు చేశారు.

## మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్

హైదరాబాద్ :రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు గురువారం కొత్త మలుపు తిరిగింది. అప్పటి డిజిపి మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్‌ఐబి) మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సంచలన విషయం బయట పెట్టారు. నాలుగవ సారి ప్ర త్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణకు హాజరైన ప్రభాకర్‌రావు నిన్న మొన్నటి వరకు రివ్యూ కమిటీ ఆమోదంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పిన విషయం తెలిసిందే. కానీ తా జాగా ఒక్కసారిగా ఇది అప్పటి డిజిపి మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకే జరిగిందని సిట్‌కు వెల్లడించారు. దీంతో ఈ వ్యవహారం కొత్త మ లుపు తిరిగినట్టు అయింది. అమెరికా నుంచి వ చ్చిన తరువాత ప్రభాకర్ రావును సిట్ అధికారులు వరుసగా విచారిస్తున్నారు.ఈ నేపథ్యం లో గురువారం నాలుగోసారి ప్రభాకర్ రావు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. మాజీ డిజిపి మహేందర్ రెడ్డి చెపితే నే ఫోన్ ట్యాప్ చేసినట్టు ప్రభాకర్ రావు సిట్‌కు తెలియ జేయడంతో ఈ కేసులో మహేందర్‌రెడ్డిని కూడా సిట్ విచారణకు పిలుస్తుందా? లే దా అనే చర్చకు దారితీసింది. ఈ క్రమంలో మాజీ డిజిపి మహేందర్ రెడ్డి స్టేట్‌మెంట్ తీసుకునే విషయంలో సిట్ అధికారులు ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని సమాచారం. ఈ కేసులో ఇప్పటికే సుమారు 600 ఫోన్లు ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తించింది. కాగా, ప్రభాకర్ రావు విచారణకు సహకరించడం లేదని, విచారణలో చెప్పిన సమాధానాలే చెపుతుండటంతో అధికారులు అసహనం వ్యక్తం చేశారు. దీంతో ప్రభాకర్ రావుకు కల్పించిన రిలీఫ్‌ను సస్పెండ్ చేయాలని సుప్రీం కోర్టును ఆశ్రయించాలని సిట్ భావించింది. కానీ ఆయన ఏకంగా మాజీ డిజిపి పేరు బయట పెట్టడంతో ఇంకా ఇందులో ఎవరెవ్వరికి ప్రమేయం ఉందనేది సిట్ కూపీ లాగబోతున్నట్టు తెలిసింది.

## నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు

రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శుక్రవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు అక్కడక్కడ వీచే అవకాశం వాతావరణ కేంద్రం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటుగా మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది.

## నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా


కాకుండా నాటి మంత్రిగా చెబుతున్నానని ఎంపీ ఈటెల స్పష్టం చేశారు. కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టు కట్టిన సంఘటన దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించిన ఈటెల ఇలాంటి కీలక అంశాలపై కేబినెట్ ఆమోదం లేకుండా కేసీఆర్ ఎప్పుడు నిర్ణయాలు తీసుకోలేదని, ఆనాడు కేసీఆర్ కేబినెట్లో ఉన్న ముగ్గురు మంత్రులు ఇప్పుడు మీ సీఎం పక్కనే ఉన్నారని, అవసరమైతే వారిని అడిగితే స్పష్టంగా చెప్తారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. క్యాబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ఈటెల ప్రశ్నించారు. ఆధారాలు అన్నీ ఇస్తామని స్పష్టం చేశారు. బట్ట కాల్చి మీద వేస్తున్నారని, ప్రతి నిర్ణయం క్యాబినెట్ రాటిఫికేషన్ జరుగుతుందనాఇ, కాళేశ్వరం అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తానని అన్నారు. మీ శాఖలో ఏ నిర్ణయం తీసుకోవాలనుకున్నా క్యాబినెట్ లో పెట్టండి అని కెసిఆర్ చెప్పే వారని, ఇది నిజం కాదంటే తాను దేనికైనా సిద్ధమని ఈటెల సవాల్ విసిరారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలని, ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకుని సంపాదించడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాల కోసం సాగిందని, తాను జైళ్లకు పోయిన, రక్తం చిందించి పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది. ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా ? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదని, జలయజ్ఞంలో ప్రాణహిత చేవెళ్ల 5 ఏళ్లలో పూర్తి చేసే ప్రాజెక్ట్ కదా ? ఎందుకు చేయలేదని నిలదీశారు.కమిషన్ త్వరగా పూర్తి చేసి అవినీతి నిగ్గు తేల్చాలని, బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుందన్నారు. బిజెపి ప్రాజెక్టులు కట్టడానికి వ్యతిరేకం కాదని, అధికారం అడ్డం పెట్టుకుని టెండర్ లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని, ఎటిఎంగా మార్చుకున్న కల్చర్ ను తప్పు పడుతున్నామని స్పష్టం చేశారు. దమ్ముంటే రిపోర్ట్ మీద చర్యలు తీసుకోవాలని, కుంగి పిల్లర్లు రిపేరు చేసి నీళ్లు ఇవ్వాలని, అవినీతి చేసిన వారిని వదలపెట్టవద్దన్నారు. బనకచర్లలో కూడా తనను బంధనం చేయాలని చూస్తున్నారని, పోతిరెడ్డిపాడు పేరుతో అన్యాయంగా మన నీళ్లను తీసుకుని పోతుంటే దుర్మార్గం అని చెప్పి పులిబిడ్డలా కొట్లాడింది తానేనని, రాజశేఖర్ రెడ్డితో కొట్లాడి జెండాకు ఎక్కింది నేను%ొ%అవి ఎక్కడికీ పోవు..ఇప్పుడు బదనం చేయాలని చూస్తే ప్రజలు నమ్మరని ఈటెల స్పష్టం చేశారు.

## విమాన ప్రమాదంలో దెబ్బతిన్న బ్లాక్ బాక్స్

అహ్మదాబాద్ లో గతవారం కూలిపోయిన ఎయిర్ ఇండియా ఏఐ-171 నుంచి స్వాధీనం చేసుకున్న బ్లాక్ బాక్స్ బాగా దెబ్బతింది. దీంతో బ్లాక్ బాక్స్ లోని డేటాను రికవరీ చేసేందుకు దానిని అమెరికాకు పంపే అవకాశం ఉందని ఒక నివేదిక తెలిపింది. ముఖ్యంగా విమానం క్రాష్ అయిన తర్వాత భారీగా మంటలు చెలరేగడంతో బ్లాక్ బాక్స్ కు సెగ తగిలింది. బ్లాక్ బాక్స్ పై భాగం కూడా అంటుకుంది. అయితే, ఆ నివేదిక వాస్తవంగా తప్పు అని భారత విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో డైరెక్టర్ జనరల్ జివిజి యుగంధర్ పేర్కొన్నారు. అయితే ఆయన ఇక ఏ వివరాలు వెల్లడించలేదు. ప్రస్తుతం భారీగా దెబ్బతిన్న బ్లాక్ బాక్స్ నుంచి డేటా సేకరించే టెక్నాలజీ మన వద్ద లేదు. అందువల్ల ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్ డిఆర్) విశ్లేషణకు వాషింగ్టన్ లోని నేషనల్ సేఫ్టీ ట్రాన్స్ పోర్ట్ బోర్డ్ ( ఎన్ టిఎస్ బి) ప్రయోగశాలకు పంపనున్నారు. ఇప్పటికేదారుణ ప్రమాద ఘటనపై విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబి) దర్యాప్తు చేస్తోంది.డేటా రికవరీ అయిన తర్వాత ఆ నివేదికను కూడా ఆ సంస్థతో ప్రభుత్వం విశ్లేషిస్తుంది. బ్లాక్ బాక్స్ నుంచి డేటాను సేకరించడానికి రోజులు లేదా నెలలు పట్టవచ్చు.

అయితే అది బ్లాక్ బాక్స్ కు ఏ మేరకు నష్టం జరిగిందన్న దాన్ని బట్టి ఉంటుందని నివేదిక పేర్కొంది. అహ్మదాబాద్ నుంచి లండన్ కు బయలు దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలోనే ప్రమాదానికి గురైంది. ఈ విషాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బందితో సహా 274 మంది మరణించారు. విమానం క్రాష్ అయిన వెంటనే ఉవ్వెత్తున మంటలు ఎగసిపడ్డాయి. అగ్నిప్రమాదం వల్ల ఆ ప్రాంతంలో ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్ కు చేరుకుంది. ఆ తీవ్రత ఎంత ఉంది అంటే,ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేలా రూపొందించిన బ్లాక్ బాక్స్ కూడా తీవ్రంగా దెబ్బతింది. దర్యాప్తు పూర్తి చేయడానికి మూడు నెలలు గడువుగా ఏఏఐబి నిర్ణయించింది. విమానం క్రాష్ అయిన రెండు రోజుల తర్వాత కాక్ పిట్ వాయిస్ రికార్డర్, (సివిఆర్) ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్ డిఆర్) ను స్వాధీనం చేసుకున్నారు. పైలెట్ సంభాషణలతో సహా కాక్ పిట్ లో ఆడియోలను సివిఆర్ సంగ్రహిస్తుంది. కాగా, ఫ్లైట్ డేటా రికార్డర్ తో కలిసి బ్లాక్ బాక్స్ లోసమాచారం ఉంటుంది.

## సాగురంగంలో ఎఐ వినియోగం



ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చేయూతతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని ఆధునికీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా గురువారం నెదర్లాండ్ దేశానికి చెందిన ఆరిక్వట్(ఎఆర్ఐక్యూటి) కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా రైతులకు ఒకేసారి సమాచారాన్ని అందించడం, రైతుల ఫిర్యాదులకు ఏఐ ఆధారంగా తక్షణ సూచనలు, సలహాలు ఇవ్వడం వంటి సేవలు అందించగలమని తెలిపారు.సీజనల్ గా పంటలకు వచ్చే చీడపీడలను మొబైల్ ఫోన్ కెమెరా ద్వారా స్కాన్ చేసి గుర్తించే టెక్నాలజీని తెలంగాణ రాష్ట్రంతో భాగస్వామ్యంగా తీసుకురావడానికి తాము ఆసక్తిగా ఉన్నట్లు వారు వెల్లడించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ నెదర్లాండ్ కంపెనీ ప్రతినిధుల సూచనలు పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఏఐ సాంకేతికతను వెరిఫై చేసిన తర్వాత ప్రభుత్వ పథకాలలో ఏవిధంగా వాటిని సమర్ధవంతంగా వినియోగించవచ్చనే అంశంపై అధ్యయనం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి సూచించారు. సమావేశంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శుక్రవారం 20 జూన్ 2025

# పదవుల కోరకు కాకుండా ప్రజాసేవ కే అంకితం అవుతున్న రాజకీయ నేత "రాహుల్ గాంధీ"...



**కొల్లాపూర్ జూన్ 19 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)** పదవుల కొరకై పాకులాడకుండా ప్రజలకు సేవ చేయాలని ప్రజాసేవకే అంకితమైన నిస్వార్థ రాజకీయ యువ నేత రాహుల్ గాంధీ అని ప్రజాభిమానముతో ఏదో ఒకనాడు భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ఎన్నికవ్వడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇందిరాగాంధీ అభిమాన సంఘాల అధ్యక్షుడు రంగినేని జగదీశ్వరుడు అన్నారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాణి విద్యా నిలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలను ఘనం గా నిర్వహించుకున్నారు. . ఇట్టి వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రంగినేని జగదీశ్వరుడు రాహుల్ గాంధీ చిత్రపటం ముందు కేకు కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, చిన్నారులకు కాంగ్రెస్ పార్టీ తరపున పెన్నులు నోటుబుస్తకాలను మిఠాయిలను పంపిణీ చేశారు.

ఈ సందర్భం గా రంగినేని జగదీశ్వరుడు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం సమగ్రత కోసం ప్రాణాలను తుర్నాప్రాయముగా అర్పించిన దేశభక్తుల కుటుంబం లో పుట్టి ప్రజాసేవ కు అంకితమైన యువ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు.

2012లో భారత దేశ ప్రధానిగా అయ్యేందుకు అవకాశాలున్న ఆ పదవి ని రుణప్రాయము గా తిరస్కరిస్తూ ప్రజాసేవ కే తన జీవితం అంకితం అంటూ ప్రజల బాగోగులను తెలుసుకోవడానికి భారత్ జోడో యాత్ర చేపట్టి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు వేలాది కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగించిన ప్రజా సేవకుడు నిబద్ధత కలిగిన రాజకీయ నేత రాహుల్ గాంధీ అని అన్నారు.

అప్పనము గా వచ్చే పదవుల కన్నా ప్రజలు మెచ్చి ప్రత్యక్ష ఎన్నికలలో తనను దేశ ప్రధానిగా అయ్యేందుకు అవకాశం కల్పించినాడే తాను దేశ ప్రధానిగా అవుతానని పార్టీ నాయకులకు కార్యకర్తలకు రాహుల్ గాంధీ చెబుతూ ఉంటారని ప్రజా సేవ కు అంకితమైన ప్రజలు మెచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ ఏదో ఒకరోజు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా భారతదేశ ప్రధానిగా ఎన్నికై భారత దేశం లోని కోట్లాదిమంది ప్రజలకు సుస్థిర ప్రజా పరిపాలనను అందిస్తారని రంగి నేని జగదీశ్వరుడు ఆకాంక్షించారు.

నేటి యువత రాజకీయ నాయకులు రాహుల్ గాంధీ నీడారంభ తనను, ప్రజాసేవ గుణాలను ప్రజల కొరకు ఆయన చేస్తున్న పాదయాత్రలను సేవా కార్యక్రమాల ను స్ఫూర్తిగా తీసుకుని, రాహుల్ గాంధీ ఆశయాలను ఆదర్శం గా చేసుకొని భారతదేశ సమగ్రత సౌభ్రాతూ త్వాలకు సమైక్యత కొరకు చిత్తశుద్ధి తో కృషి చేయాలని రంగినేని జగదీశ్వరుడు యువతకు పిలుపునిచ్చారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో రంగినేని జగదీశ్వరుడు తో పాటు న్యాయవాది వి. మధుసూదన రావు, జుబేద్ ఖాన్, వెంకటస్వామి, రవి ముదిరాజ్, రజక స్వామి, జమీల్ అహ్మద్, గోవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయ తరలిరండి...







**కొల్లాపూర్ జూన్ 19(నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)**కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే డిమాండ్ తో జర్నలిస్టులు ఈ నెల 25వ తేదీన కొల్లాపూర్ లో నిర్వహించ తలపెట్టిన "రిలే నిరాహార దీక్షలకు" తరలిరావాలని రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి కొల్లాపూర్ తాలూకా లోని జర్నలిస్టు సోదరులకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే డిమాండ్తో ఈ నెల 25న కొల్లాపూర్ పట్టణ కేంద్రం లో తలపెట్టిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని జర్నలిస్టులకు టిడబ్ల్యూజేఎఫ్ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి పిలుపునిచ్చారు.

పెంట్లవెల్లి, కోడేర్ మండల కేంద్రం లోని జర్నలిస్టులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించి జర్నలిస్టుల సమస్యలపై ఆయా మండలాల జర్నలిస్టులతో చర్చించారు.

గతం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయుట కొరకై కొల్లాపూర్ మండలం చౌటబెట్ల గ్రామ శివారు లో సర్వే నెంబర్ 72లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అధికారులు సర్వే చేసి ఆ స్థలాన్ని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయుట కొరకై ప్రొసీడింగ్ ను కూడా విడుదల చేసి ఉన్నారని అయినా పాలకులు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయుటలో తీవ్ర జాప్యం చేస్తున్నారని జర్నలిస్టులు అన్నారు.

40 సంవత్సరాలుగా కొల్లాపూర్ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం ప్రతి జర్నలిస్టు సంఘాలకు అతీతం గా కదిలి రావాలని, ఈనెల 25వ తేదీన కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని ఆయన జర్నలిస్టు సోదరులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భం గా పెంట్లవెల్లి జర్నలిస్టులు రమణ, కేశవులు, శ్రీకాంత్, రాము, అలాగే కోడేరు మండల కేంద్రం లో సీనియర్ జర్నలిస్టులు లాలయ్య, పరుశురాములు తదితరులకు జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన ఉద్యమ కరపత్రాలను, రిలే నిరాహార దీక్షల ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు బచ్చలకూర కురుమయ్య, సిపి నాయుడు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ లో బలహీన పడుతూ ఉనికి ని కోల్పోతున్న బిఆర్ఎస్

**కొల్లాపూర్, జూన్ 19.(నేటి సత్యం ప్రతినిధి)**కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము లో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ముందు బలహీన పడిపోతూ రోజు రోజుకు ఉనికి ని కోల్పోతున్నది. 2018లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కి జరిగిన ఎన్నికలలో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థానము నకు అప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో గెలిసి బిఆర్ఎస్ లో కొనసాగుతున్న కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేయ గా ఆయనకు ప్రత్యర్థి గా గతం లో బిఆర్ఎస్ పార్టీలో కొల్లాపూర్ ఎమ్మెల్యేగా, మంత్రిగా కొనసాగి బిఆర్ఎస్ పార్టీ అసమ్మతి నేత గా ముద్రపడిన కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు , మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కొల్లాపూర్ ఎమ్మెల్యేగా ఎన్నికై తెలంగాణ రాష్ట్రం లో నూతనం గా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో మంత్రి అయ్యారు.

దీనితో కొల్లాపూర్ ఎమ్మెల్యేగా ఓడిపోయిన బీరం హర్షవర్ధన్ రెడ్డి తీవ్ర నిరాశ నిస్పృహాలతో హైదరాబాదులో స్థిరనివాసం ఏర్పరచుకొని అప్పుడప్పుడు ఎప్పుడు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిర్వహించే సభలు సమావేశాలలో పాల్గొంటూ పార్టీ అధినాయకుని దృష్టిలో పడుతూ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము నకు మాత్రం దూరపు చుట్టము గా అప్పుడప్పుడు వస్తూ మెరుపు తీగల అలా కనిపించి ఇలా వెళ్ళిపోతున్నారే తప్ప కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకం గా బిఆర్ఎస్ పార్టీ చేపట్టే పార్టీ కార్యక్రమాలలో పాల్గొనకుండా నియోజకవర్గ ప్రజలకు దూరం గా ఉంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని తన ఇంటిలో కొనసాగుతున్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయము నకు ఫోన్ల ద్వారా పిలిపించుకొని సమావేశాలు నిర్వహించుకుంటున్నారే తప్ప మీడియా సమావేశాలను నిర్వహించడం కానీ, ఒక వేళ సమావేశాలు నిర్వహించినా అట్టి సమావేశాలకు మీడియా ను పిలువ కుండా కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం గా బిఆర్ఎస్ పార్టీ చేసే కార్యక్రమాల గురించి గానీ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం కానీ బీరం హర్ష వర్ధన్ రెడ్డి చేయడం లేదు.

దీనికి తోడు బిఆర్ఎస్ పార్టీకి కరపత్రం గా ఉన్న ఒక దినపత్రిక విలేకరులను మాత్రమే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల తలుపులు మూసుకొని నిర్వహించు కొనే సమావేశాలకు పిలుచు కొని మిగతా





మీడియా మిత్రులను పిలవకుండా మీడియా సమావేశాలు అంటూ తమకు "గుమాస్తా"" లో వార్తలను బీరం హర్ష వర్ధన్ రెడ్డి తనకు తాను ప్రచారం చేయించుకుంటున్నారు తప్ప కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి గాని బిఆర్ఎస్ పార్టీ పరం గా చేపట్టే కార్యక్రమాలను ప్రజల లోకి తీసుకు వెళ్లడం గాని చేయడం లేదని బిఆర్ఎస్ పార్టీలో మొదటి నుండి ఉంటున్న నాయకులు కార్యకర్తలు తమ బాధలను వ్యక్తం చేస్తున్నారు.

జూలై నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు చేయడం తో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని కాంగ్రెస్ ఏతర పార్టీలు ఎన్నికలకు సిద్ధం గా ఉండాలంటూ తమ పార్టీ కార్యకర్తలు నాయకులతో బహిరంగం గా సమావేశాలు నిర్వహిస్తున్నాయి.

కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డి మాత్రం ఇటీవల కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని తన ఇంటి లో కొనసాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో కార్యాలయ తలుపులు మూసుకొని కొంతమంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు తో సమావేశం నిర్వహించి మీడియా సమావేశం నిర్వహించినట్లు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం గా ఉండాలంటూ తమ గుమస్తా లో పిలుపును ఇచ్చుకోవడం చూస్తుంటే కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు కు వ్యతిరేకముగా తాను ఏ పనులు చేసిన ఏమి చేసినా జూపల్లి కృష్ణారావు రాజకీయ చాణక్యం లో పడితే ఎక్కడ తమకు ఇబ్బందులు వస్తాయో.? ఎక్కడ శలభం గా మాడిపోవాల్సి వస్తుందోనని అని బీరం హర్షవర్ధన్ రెడ్డి భయపడుతూ జంకుతూ ఇలా లో లోపల బిఆర్ఎస్ పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నారని ఇదంతా చూస్తుంటే కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ ఉనికి రోజురోజుకు తగ్గిపోతూ ఆ పార్టీ ప్రజలకు దూరం అవుతుందని అసలు సిసలైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ బాధలను వ్యక్తం చేస్తున్నారు.

## ఇజ్రాయిల్ యుద్ధోన్మాదము నశించాలి అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి



**శేర్లింగంపల్లి. నేటి సత్యం. జూన్ 19**పాలస్తీనా ఇరాన్లపై సామ్రాజ్యవాద అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చేస్తున్న అమానుష దాడులను నిలిపివేయాలని లెఫ్ట్ పార్టీల ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ గౌలిదొడ్డి లోని అమెరికన్ కన్సలేట్ దగ్గర నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి నాయకుడు కే రామస్వామిని మరియు లెఫ్ట్ పార్టీల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి హైదరాబాదులోని వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించడం జరిగింది. అక్రమ అరెస్టులను సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని తెలిపారు అరెస్టు చేసిన నాయకులను అందరిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

## శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు..



**గన్నేరువరం నేటి సత్యం న్యూస్ :జూన్ 19 (ముడికే రమేష్ యాదవ్)** గన్నేరువరం మండల కేంద్రంలో యాదవ కులస్తులు గురువారం ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించారు. గ్రామంలోని యాదవ మహిళలందరూ తలపై బోనం ఎత్తుకొని డప్పు చప్పుల నడుమ శివ సత్తుల పూనకాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని బోనాలలో తెచ్చిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా కురవాలని గ్రామంలో పంటలు బాగా పండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. గ్రామంలోని యాదవ మహిళలందరూ పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారిని పాఠశాలలలో చేర్పించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్. నేటి సత్యం. జూన్ 19** ప్రతి తల్లిదండ్రి చిన్నారులకు ఐదు సంవత్సరాలు నిండే లోపు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని చిన్నారులు స్వీకరించేలా ముందుకు రావాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి గారు కోరారు గురువారం తాడూరు మండల ఇంద్రకల్ గ్రామం లో అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా పలువురు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు పాఠశాలల్లో చేరి విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చుని



ప్రతి తల్లిదండ్రులు గమనించాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ గారు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శుక్రవారం 20 జూన్ 2025

# దోపిడీ, అసమానతల యొక్క పునాదిని ప్రశ్నించే ఉద్యమ నిర్మాతల్లో సుగుణ ఒకరు

### నిజాం సైన్యం, రజాకార్లుకు వ్యతరేకంగా పోరాడిన సుగుణమ్మ ధైర్యం చాలా గొప్పది

### - సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ



**కొండాపూర్. నేటి సత్యం. జూన్ 19**నిరంకుశ నిజాం సైన్యం, రజాకార్లుకు వ్యతరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు శాఖమూరి సుగుణ ధైర్యం చాలా గొప్పదని, దోపిడీ, అసమానతల యొక్క పునాదిని ప్రశ్నించే ఉద్యమ నిర్మాతల్లో సుగుణమ్మ ఒకరని సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ తెలిపారు. ఇటీవలే మరణించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, కమ్యూనిస్టు నాయకురాలు శాఖమూరి సుగుణ భౌతికకాయాన్ని హైదరాబాద్, కొండాపూర్, సీఆర్ ఫౌండేషన్ లో గురువారం ప్రజల సందర్శనార్థం ఉంచారు. డా. కె. నారాయణ తోపాటు సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, పశ్యపద్మ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులూ కందిమళ్ల ప్రతాప్ రెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు, బి.వి. విజయలక్ష్మి, సిపిఐ మాజీ ఎమ్మెల్సీ పి.జె. చంద్ర శేఖర్ రావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య, జ్యోతి, సీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వర్ రావు, కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వర్ రావు, కోశాధికారి వి. చెన్నకేశవ రావు, సీఆర్ పోలీ క్లినిక్ డైరెక్టర్ డా. రజిని, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జె. కల్పనా, సభ్యులు వి. లలిత, ఆరుట్ల మమత, పి. ప్రేమ్ పావని, తమ్మారెడ్డి తాన్యా, ప్రముఖ కవి డా. ఎస్వీ. సత్యనారాయణ తదితరులు శాఖమూరి సుగుణ భౌతికకాయంపై యెర్ర జండా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా. కె. నారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో, కమ్యూనిస్ట్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న మహిళా ప్రముఖుల్లో శాఖమూరి సుగుణమ్మ ఒకరని గుర్తు చేసారు. భారత జాతీయ మహిళా సమాఖ్య నాయకురాలుగా మహిళా ఉద్యమానికి ఆమె కొత్త మలుపు తీసుకొచ్చారని చెప్పారు. మహిళలకు వారి హక్కుల గురించి అవగాహన కల్పించి, ముందుకు వచ్చి ఉద్యమంలో పాల్గొనమని ప్రోత్సహించిందని, కమ్యూనిస్టు పార్టీకి, మహిళా సమాఖ్య ఆమె చేసిన సేవలు,త్యాగాలు స్ఫూర్తిదాయకం అని డా. కె. నారాయణ అన్నారు.

# ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం : జూన్ 19 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న: కాంగ్రెస్ పార్టీ నాయకులు,లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పి టి సి భూపతి గల్లా మహిపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ దేశ స్వతంత్రం కోసం ఈ దేశ నిర్మాణం కోసం, అభివృద్ధి కోసం నాటి మహాత్మా గాంధీ నుండి సోనియా గాంధీ వరకు ఎన్నో త్యాగాలు చేసారు చేస్తూనే వున్నారు అలాంటి త్యాగాల కుటుంబంలో పుట్టిన మరో గాంధీ మన ప్రియతమా నాయకులు రాహుల్ గాంధీ ఈ దేశం లో మతోన్మాద రాజకీయాలను ఎదిరిస్తూ పేద ప్రజల పక్షాన నిలబడి సామజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తునటువంటి గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అలాంటి గొప్ప నాయకుడి, కాంగ్రెస్ పార్టీ పనిచేస్తునందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు గర్వకారణమని, తెలంగాణ లో కూడా రాహుల్ గాంధీ ఆలోచన, సూచన మేరకు సామజిక న్యాయం చెయ్యడం కోసం కొన్ని విప్లవత్మాకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఏబీసీడీ వర్గీకరణ, బీసీ లకు 42% రిజర్వేషన్ పెంపుదల, క్యాబినెట్ విస్తీర్ణం లో దళితులకు, బీసీ లకు సమూచిత స్థానం కల్పించడం, భూ సమస్యలు తీర్చడం కోసం భూ భారతి ప్రవేశ పెట్టడం, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ ఇవ్వడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు అమలోకి తీసుకువచ్చిందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రాహుల్ గాంధీ జన్మదినం సందర్బంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు పాండు రంగ్గారెడ్డి, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండ్డాల శెంకర్ గౌడ్, మంకల్ శేఖర్ రెడ్డి, యాదగిరి, శివ శంకర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ నాయకులు పెద్దిగారి శ్రీకాంత్, పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర,సంతులిత , అభివృద్దే నా ధ్యేయంపిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేర్లింగంపల్లి. నేటి సత్యం. జూన్ 19**3 కోట్ల 30 లక్షల రూపాయలతో ఆల్విన్ కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన మరియు క్రిస్టియన్ స్మశాన వాటిక మరియు పార్క్ లను ప్రారంభోత్సవం చేసిన గౌరవ పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, శంషిగుడా, హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీలలో రూ. 3 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు క్రిస్టియన్ స్మశాన వాటిక, పార్క్ అభివృద్ధి నిర్మాణము పనులకు గౌరవ కార్పొరేటర్లు శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు, శ్రీ నార్నె శ్రీనివాసరావు గార్ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన గౌరవ పిఎస్సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు. ఈ సందర్భంగా పిఎస్సి చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 3 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన మరియు మరియు క్రిస్టియన్ స్మశాన వాటిక, పార్క్ లను ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పిఎసి చైర్మన్ గాంధీ గారు అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఏ సి చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పిఎసి చైర్మన్ గాంధీ గారు చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఎసి చైర్మన్ గాంధీ గారు అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఎసి చైర్మన్ గాంధీ గారు చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, శేరిలింగంపల్లి డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పిఎసి చైర్మన్ గాంధీ గారు పునరుద్ఘాటించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ హిందూ,ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికలను నిర్మిచుకోవడం జరిగినది . ఒక కోటి రూపాయలతో క్రిస్టియన్ స్మశాన వాటిక ను సకల సదుపాయాలతో ,అన్ని హంగులతో సుందరవనంగా మరో మహా ప్రస్థానం లాగా తీర్చిదిద్దడం జరిగినది అని, ఈ స్మశాన వాటికలో అంత్యక్రియల ఫ్లాట్ ఫారం, అడ్మినిస్ట్రేషన్ భవనం ,అంతర్గత రోడ్లు ,టాయిలెట్లు ,వాటర్ ఫౌంటైన్,స్నానాల గదులు , మనిషి జీవిత చరిత్ర సైకిల్ ( మనిషి పుట్టుక నుండి మరణించే వరకు) తెలిపే జీవిత చక్రం ను చిత్రాల తో కూడిన గోడను మరియు సమాశం వాటిక చుట్టూ ప్రహరీ గోడను నిర్మించడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ గారు అన్నారు. అదేవిధంగా ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణం కలిపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగినది అని,మనిషి మరణాంతరం చివరి దశలో అంత్యక్రియలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల వసతుల కలిపించడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ గారు తెలియసారు .ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేసి ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, ప్రజలు ఉదయం, సాయంత్రం పూట వాకింగ్ చేసుకోవడానికి, ఓపెన్ జిమ్ చేసుకోవడానికి, పిల్లలు వృద్ధులు కాలక్షేపానికి పార్కులు ఎంతగానో దోహదపడుతాయి అని పి ఎస్సి చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు.

శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు :

మంజూరైన అభివృధి పనుల వివరాలు

1.ఎల్లమ్మ బండ లో రూ.100.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన క్రిస్టియన్ స్మశాన వాటిక ను ప్రారంభించడం జరిగినది2.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారి నుండి శంషిగుడా ప్రభుత్వ పాఠశాల వరకు (హై టెన్షన్ లైన్ కింద లింక్ రోడ్డు ) రూ.1కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన 3. హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ లో రూ.80.00 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపట్టిన పార్క్ అభివృద్ధి నిర్మాణం పనులు మరియు సుందరీకరణ పనులు పూర్తయిన సందర్భంగా ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగినది. పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన మరియు క్రిస్టియన్ స్మశాన వాటిక మరియు పార్క్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగినది అని పీఏసీ చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, డివిజన్ పాస్టర్లు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కొల్లాపూర్ లో గంటల తరబడి "ఎయిర్టెల్ సిగ్నల్స్" లేక వినియోగదారుల ఇక్కట్లు..

**కొల్లాపూర్, జూన్ 19 ( నేటి సత్యం ప్రతినిధి ఎస్పి మల్లికార్జున సాగర్)**కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో గురువారం మధ్యాహ్నం నుండి ఏఫ్రిల్ సెల్ ఫన్ సిగ్నల్స్ లేక వినియోగదారులు అనేక ఇక్కట్లనే ఎదుర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుండి కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో చుట్టుముట్టు గ్రామాలలో ఎయిర్టెల్ సెల్ ఫోన్ సిగ్నల్స్ లేక వినియోగదారులు నానా ఇక్కట్లు పడుతూ తమకు బంధువులకు వ్యాపారులకు అధికారులకు తగిన సమాచారాలను చేరవేయలేక అలాగే తగిన సమాచారాలు తెలుసుకోలేక అనేక ఇక్కట్లను ఎదుర్కొన్నారు. ఎయిర్టెల్ సెల్ ఫోన్ సిగ్నల్స్ ఎందుకు కట్ అయినావు తెలుసుకునేందుకు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఎయిర్టెల్ సంస్థకు సంబంధించిన అధికారులు కార్యాలయం లేకపోవడం వలన సెల్ ఫన్ సిగ్నల్స్ రాక ఎందుకు రావడం లేదో తెలుసుకోలేక వినియోగదారులు అనేక ఇక్కట్లను ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటల కట్ అయిన ఎయిర్ టెల్ సెల్ ఫోన్ సిగ్నల్స్ గురువారం రాత్రి 8:30 గంటలకు పునరుద్ధరింపబడడంతో వినియోగదారులు కాస్త ఊపిరి పీల్చారు.

# ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ ఆపండి

## అచంపేట్ ఎంఈఓ గారికి వినతి పత్రం



**అచ్చంపేట్. నేటి సత్యం. జూన్ 19** ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు మరియు డైరీలు స్కూల్ యూనిఫామ్ టైప్ బెల్ట్ అమ్ముతున్నారు ఇటు విషయంపై గురువారం నాడు ఎంఆర్సి ఆఫీస్ లో ఎంఈఓ అచ్చంపేట గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అచ్చంపేట మండల కేంద్రంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలలో తన ఇష్టం వచ్చినట్టు ఇష్టం సారంగా ఫీజు నియంతన చట్టం అమలు చేయకుండా ప్రభుత్వానికి విరుద్ధంగా నడుచుకుంటున్న అలాంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలని తక్షణమే సీల్ చేసే విధంగా చొరవ చూపాలని ఎంఈఓ గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది అదేవిధంగా ఆ ఒక్క పాఠశాలలలో ఫైర్ సేఫ్టీ మరియు ప్లేగ్రౌండ్ లేకుండా పాఠశాలలను నడుపుతున్నారు అదేవిధంగా ఏడాదికి 20% ఫీజులు పెంచుతూ పేద బడుగు బలహీన మధ్యతరగతి సంబంధించిన తల్లిదండ్రులతోటి రత్తాలు పిండుకుంటూ ఫీజులు వసూలు చేస్తున్నారు, అదే కాకుండా ఈ ఒక ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో చదువుకోవాలంటే ఈ ఒక పాఠశాలలో నుండి పుస్తకాలు యూనిఫామ్ టై బెల్టు కొనుగోలు చేయాలని తల్లితండ్రులతోటి డిమాండ్ చేయడం జరుగుతుంది ఈ యొక్క పాఠశాలల యాజమాన్యం, తక్షణమే ఇలాంటి పాఠశాలలను ఎంఈఓ గారు గుర్తించి ఫీల్ చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది లేని క్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అచ్చంపేట ప్రాంతంలో ఉన్న పాఠశాలల పైన పోరాటాలు చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మధు, శివప్రసాద్, లక్ష్మి, దళితులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలో పాల్గొన్న: తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్




**తుర్కయంజాల్ :19 జూన్ నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా తుర్కయంజాల్ కూడలిలో మున్సిపాలిటీ లో పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్నివేళలా ప్రజల వైపు నిలిచే నాయకుడు రాహుల్ గాంధీ ని అలాగే నియంతృత్వాన్ని నిలదీస్తూ బిజెపి పాలనలోని లోటుపాట్లను అడుగడుగున ప్రశ్నిస్తూ నిజాయితీతో నిస్వార్ధంగా ప్రజాక్షేత్రంలో నిరంతరం పోరాడుతున్న ప్రజానాయకుడని వారి జన్మదినోత్సవం మనందరం జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ దేశానికి కాబోయే ప్రధాని అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రేవల్లి యాదగిరి, గుడ్ల అర్జున్, ఓర్సు శ్రీనివాస్,దుగ్గని శ్యామల,గుండా శ్రీశైలం, లోహిత్ రెడ్డి, ఎరుకలి రవి,జనార్దన్, రవి తదితరులు పాల్గొన్నారు

# బంజారా భవన్ నిర్మాణ పనులను పరిశీలించిన :కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్: జూన్ 19నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న**హయత్ నగర్ డివిజన్ లోని బంజారా కాలనీలో జరుగుతున్న బంజారా భవన్ నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, జిహెచ్ఎంసి ఉన్నత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బంజారా భవన్ నిర్మాణం లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎపటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని. అదేవిధంగా ఈ ఈ రమేష్ బాబు తో కలసి నూతనంగా నిర్మించిన బంజారా కాలనీ ప్రధాన రోడ్ మార్గం నాణ్యతను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి ఈ దామోదర్, ఏ ఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, బంజారా కాలనీ బీజేపీ నాయకులు బాలు, భరత్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ సభ్యురాలను పరామర్శించిన: సిపిఐ రాష్ట్ర నాయకులు



**అబ్దుల్లాపూర్ మెట్ : జూన్ 19 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న :** భారత కమ్యూనిస్టు పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి లోని (సిపిఐ) ఆర్కే నగర్ శాఖ కార్యవర్గ సభ్యురాలు జామిలా ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ ఆల్కపురి లోని పవన్ సాయి హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాది రెడ్డి, ఆమెను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమం లో సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సహాయ కార్యదర్శి మాజీ కౌన్సిలర్ కామ్రేడ్ అజ్మీరా హరీసింగ్ నాయక్, మండల కౌన్సిల్ సభ్యులు సైదులు ముదిరాజ్ ,భైరగోని రాజు గౌడ్ ,పేరాల గోపి తదితరులు ఉన్నారు

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం



# వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సుగుణమ్మ గారి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు


### వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సుగుణమ్మ గారి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

### యంసిపీఐ(యు)జాతీయ కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్

**శేర్లింగంపల్లి. నేటి సత్యం. జూన్ 19** మియాపూర్ లో ప్రశాంత్ నగర్ వారి నివాసంలో యంసిపిఐ (యు )పార్టీ రాష్ట్ర నాయకత్వంతో కలిసి ఆమెకు నివాళులర్పించారు

తదంతరం యంసిపీఐ(యు )జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ సుగుణమ్మ గారు తన 15 వ ఏటనే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొంది. నాడు సాగిన దొరలు, భూస్వాములు, పెత్తందార్ల వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా బాంచన్ కాల్మొక్తా అనే సామాన్య ప్రజల చే ఆయుధం పట్టించి ఆత్మగౌరవ పోరాటం నిర్వహించి పది లక్షల ఎకరాల భూమిని పంచి , మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాల ఏర్పాటు చేసిన మహత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రధాన భూమిక పోషించిన నాయకత్వం యొక్క రక్షణ కేంద్రం నిర్వహణ సభ్యురాలు గా ఉండి అనేక సాహస కార్యక్రమాలకు నేతృత్వం వహించిన సుగుణమ్మ గారి కుటుంబం యావత్తు సాయుధ పోరాట వారసత్వం కావటం.

ఆ పోరాటంలో అగ్రశ్రేణి పాత్ర నిర్వహిస్తూ ఉన్న కామ్రేడ్ శాఖమూరి వెంకట కృష్ణ ప్రసాద్ ( యస్ వి కే ప్రసాద్) గారిని 1949 లో పోరాట సందర్భంగా నే వివాహం చేసుకున్న వీరు పోరాట విరమణ తరువాత ప్రజా ఉద్యమాల్లో కీలకమైన పాత్ర నిర్వహించారు. శాసనసభ ఎన్నికలలో చెన్నూరు నియోజకవర్గం నుంచి కామ్రేడ్ యస్ వి కే ప్రసాద్ గారు గెలుపొందడం ఆనాటి ఉద్యమ నేతలను ప్రజలు అక్కున చేర్చుకున్న తీరు అమోఘం.



1984 ఫిబ్రవరి 18 వ తేదీన వరంగల్ నగరంలో చారిత్రాత్మక మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ( యంసిపి)
ఆ తర్వాత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ( యంసిపిఐ) ఏర్పాటు లో వ్యవస్థాపక కామ్రేడ్ సుగుణమ్మ నాటి ఐక్య మహిళా సమాఖ్య తొలి అధ్యక్షురాలు గా బాధ్యతలు నిర్వహిస్తూ
1984 ఆగష్టు మాసంలో నాటి ఉమ్మడి ముఖ్యమంత్రి గా ఉన్న యన్ టి రామారావు ప్రభుత్వం ను నాటి నాదెండ్ల భాస్కరరావు ను అడ్డుపెట్టుకుని గవర్నర్ వ్యవస్తను దుర్వినియోగం చేసి రాంలాల్ అనే గవర్నర్ తో ప్రభుత్వం కూల్చివేత కు పాల్పడగా పార్టీ పిలుపు నందుకొని సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ పోరాటంలో పార్టీ రాష్ట్ర కేంద్ర నాయకురాలు గా కామ్రేడ్ సుగుణమ్మ ప్రభుత్వ పునరుద్ధరణ వరకు సాగిన పోరాటం లో మహిళలందరి ని సమీకరించి ఉద్యమించారు.

ఇలా ప్రజా ఉద్యమాలలో సముచిత పాత్ర నిర్వహించిన సుగుణమ్మ గారు జూన్ 16 వ తేదీన రాత్రి మరణించటం పట్ల యంసిపిఐ(యు) ప్రధాన నాయకత్వం విప్లవ జోహార్లు అర్పించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే.నారాయణ గారితో కలిసి నివాళులర్పించిన వారిలో యంసిపీఐ(యు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గదాగోని రవి, కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, పస్కుల మట్టయ్య, గోనె కుమార స్వామి, ఏ.హంసారెడ్డి, పెద్దాపురం రమేష్, తుకారం నాయక్, మంద రవి,కే సుకన్య, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్,పి భాగ్యమ్మ, కర్ర దానయ్య, బి విమల, శివాని తదితరులు ఉన్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

### ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ పిలుపు

**నేటి సత్యం. నగర్ కర్నూల్. జూన్ 19**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్లో ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ అధిపతులకు దాసోహమై వారికి అనుగుణంగా కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా మార్చి కార్మికుల యొక్క హక్కులను కాలరాస్తుందని ఇలాంటి కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని మెడలు వంచకపోతే భవిష్యత్తులో కార్మికులకు కనీసం ప్రశ్నించే హక్కు లేకుండా పోతుందని వారు పేర్కొన్నారు ఎన్డీఏ గవర్నమెంట్ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలకు వ్యతిరేకంగా జులై 9 వ తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సకల జనులు, వివిధ రంగాల కార్మికులు సంపూర్ణ మద్దతు తెలిపి సమ్మెను విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ




జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, లక్ష్మయ్య, మల్లేష్, జి శంకర్, వెంకటస్వామి, నీరజ, స్వాతి, బండి లక్ష్మీపతి, గొర్ల సత్యం, నరసింహ, శివకృష్ణ, డి,వెంకటస్వామి, ఏం రామయ్య, పి,శంకర్ తదితరులు పాల్గొన్నారు,

# ఆధార్ ఉంటేనే తత్కాల్ టిక్కెట్

తత్కాల్ టిక్కెట్లు బుక్కింగ్ చేసుకోవాలంటే ఇక ఆధార్ తప్పనిసరి. ఇది జులై 1 నుండి అమలులోకి రానుంది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ అథెంటికేషన్ ఖచ్చితం చేస్తున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి సర్క్యులర్ కూడా జారీ అయ్యింది. తత్కాల్ టిక్కెట్ల విషయంలో జరుగుతున్న మోసాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రైల్వే యాప్ లేదా వెబ్ సైట్ నుంచి ఆధార్ ద్వారా ధృవీకరించబడిన వ్యక్తులు మాత్రమే తత్కాల్ టిక్కెట్లను పొందగలరని రైల్వే శాఖ స్పష్టం చేసింది. అధికారిక ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్, లేదా యాప్ ని ఖాతా వివరాల ద్వారా లాగిన్ అవ్వాలి, 'మై అకౌంట్'కి వెళ్లి అథెంటికేట్ యూజర్ ఎంచుకోవాలి, అక్కడ పాన్ కార్డ్ నంబర్, ఆధార్ నంబర్ లేదా వర్చువల్ ఐడిని నమోదు చేయాలి, వివరాలను ధృవీకరించటం'పై క్లిక్ చేయాలి, మీ ఆధార్-లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వచ్చిన వన్-టైమ్ పాస్‌వర్డ్‌ని నమోదు చేసిన తర్వాత సబ్‌మిట్ చేయాలి. అయితే ఆధార్ నంబర్ ఐఆర్‌సిటిసి ఖాతాకు లింక్ చేయాలి. అందుకోసం అధికారిక ఐఆర్‌సిటిసి పోర్టల్‌లోకి వెళ్ళి మీ ఖాతా వివరాలను ఉపయోగించి లాగిన్ కావాలి, 'ప్రొఫైల్ ట్యాబ్' కింద 'లింక్ ఆధార్' క్లిక్ చేయాలి, మీ ఆధార్ కార్డ్‌లో ఉన్న విధంగా పేరు, ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలి. చెక్ బాక్స్ పై క్లిక్ చేసిన తర్వాత ' సెండ్ ఓటిపి'పై క్లిక్ చేయాలి. మీ రిజిస్టర్డ్ ఫోన్ నంబర్‌కు వచ్చిన ఓటిపిని నమోదు చేసి,



వెరిఫై ఓటిపి ' క్లిక్ చేయాలి. కెవైసి వివరాలు ఆధార్ నుంచి తీసుకోబడతాయి. దీని తర్వాత ధృవీకరణను పూర్తి చేయడానికి 'అప్డేట్'పై క్లిక్ చేయాలి. ఈ ప్రక్రియను పూర్తి చేయటానికి ముందుగా ఆధార్ కార్డ్ కు మొబైల్ నంబర్ లింక్ అయ్యి ఉందో లేదో చూసుకోవటం మంచిది. ఎందుకంటే ఆ నంబరుకే వెరిఫికేషన్ ఓటీపీలు పంపబడతాయి. వేగవంతమైన తత్కాల్ టిక్కెట్ బుక్కింగ్ కోసం ఆధార్ లింక్ చేసి ముందుగానే ఖాతాను సిద్ధంగా ఉంచుకోవటం సయమం వృధా కాకుండా కాపాడుతుంది.

# మెట్రో ఫేజ్2కు అనుమతివ్వండి

/హైదరాబాద్: మెట్రో ఫేజ్-2కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-%××% అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి సిఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని సిఎం రేవంత్ వివరించారు. మెట్రో ఫేజ్-%××% సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని సుస్థిరాభివృద్ధికి ఎంతగానో



దోహదపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌తో తెలిపారు. పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డిపిఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రికి సిఎం గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-%××% ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమ తులు ఇప్పించాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపిలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఎపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండి ఎన్‌విఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని కస్తూర్బా లో చేర్పించిన ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్..




కొల్లాపూర్, జూన్ 19 ( మెట్రో న్యూస్). తల్లిదండ్రులు లేక చదువుకునేందుకు ఆర్థిక స్తోమత లేక కడు బీద స్థితిలో చదువులకు దూరమై డ్రాప్ అవుట్ గా ఉన్న దళిత విద్యార్థిని ని
ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కలమంద శేఖర్ విద్యాశాఖ అధికారులతో కలిసి కొల్లాపూర్ పట్టణం లోని కస్తూరిబా ప్రభుత్వ బాలికల పాఠశాలలో చేర్పించారు.

కొల్లాపూర్ మున్సిపాలిటీ ( అసెంబ్లీ నియోజకవర్గ) కేంద్రం లోని నాలుగో వార్డ్ నివాసి దళిత సామాజిక వర్గానికి చెందిన మౌనిక గతము లో ఎనిమిదవ తరగతి వరకు చదువుకొని ఉన్నది.
కడు నిరుపేదరాలైన మౌనిక ఇంట్లో ఆర్థిక ఇబ్బందులున్నా తన తల్లి కూలి పనికి వెళుతూ, తల్లి సాకేదని, తండ్రి చనిపోయాడు అని ,దీనితో దుర్భర జీవితం గడుపుతున్న మౌనిక 9వ తరగతి చదువుకొనలేక డ్రాప్ అవుట్ విద్యార్థినిగా ఇంటి దగ్గరనే కూలి పనులు చేసుకుంటూ జీవిస్తూ ఉండడాన్ని గమనించిన ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కలమంద శేఖర్ చొరవ తీసుకొని, అమ్మాయికి చదువు కుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని , చదువుకొని మంచి పేరు ప్రతిష్టలను కొల్లాపూర్ నాలుగో వార్డ్ కు తీసుకొని రావాలని అమ్మాయికి అవగాహన కల్పిస్తూ , కొల్లాపూర్ మండల విద్యాధికారి ఇమ్మానియేల్ తో సంప్రదించి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అధికారుల సహకారం తో డ్రాప్ ఔట్ గా ఉన్న దళిత అమ్మాయి మౌనిక ను కొల్లాపూర్ పట్టణం లోని కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల లో తొమ్మిదవ తరగతిలో
ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కలమంద శేఖర్ గురువారం రోజు చేర్పించారు.

తల్లి తండ్రి లేక ఆర్థిక ఇబ్బందులతో చూసుకొన దూరం గా ఉన్న దళిత విద్యార్థిని కి కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల లో 9 వ తరగతి లో చేర్చు కొన్నందుకు కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు, కొల్లాపూర్ ఎం. ఈ ఓ ఇమాన్యుయల్ కు కలమంద శేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కురుమయ్య జగదీష్, ఫౌండర్ జనరల్ సెక్రెటరీ, శ్రీకాంత్, అంగన్వాడి టీచర్ బిగువ. చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌కు భారీ నష్టం



ఎటువంటి సడలింపు లేకుండా, పట్టు వీడకుండా ఇజ్రాయెల్ మరోసారి ఇరాన్‌పై బీకర వైమానిక దాడులు సాగించింది. ఇరాన్‌లోని లోతట్టు ప్రాంతంలోని అరాక్ భారీ జల రియాక్టర్‌పై బాంబుల వర్షం కురిపించింది. ఈ ప్రాంతంలో దాడులు జరుగుతాయని, ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఓ వైపు ప్రకటనలు వెలువరించారు. వెంటనే భారీ స్థాయిలో ఈ హెవీ వాటర్ ప్లాంట్‌పై బాంబులు కురిపించారు. దీనితో పాటు ఇరాన్ అణు కార్యక్రమం సాగుతోన్న ఓ స్థావరంపై కూడా విస్తృత స్థాయిలో విమానాలతో బాంబులు కురిపించారు. నిర్ణీత లక్షాలను ఎంచుకుని వంద వరకూ శక్తివంతమైన బాంబులు ఇతర ఆయుధాలను ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఫ్ ప్రయోగించింది. టెహ్రాన్‌కు నైరుతి దిశలో అరాక్ హెవీ వాటర్ ప్లాంట్ ఉంది. ఇది ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమాలలో ప్రధాన స్థావరంగా ఉందని ఇజ్రాయెల్ పసికట్టింది. ఈ దశలోనే దీనిని టార్గెట్‌గా చేసుకుని దాడులకు దిగింది. శుద్ధి చేసిన యురేనియం వంటి కీలక ముడిపదార్థాల అవసరం లేకుండానే తమ అణుబాంబును తయారు చేసుకునేందుకు ఇరాన్‌కు ఈ కేంద్రం ఉపయోగపడుతుంది. ముందుగా స్థానికులను హెచ్చరించడం తరువాతి క్రమంలో పలు క్షిపణి తయారీ వ్యవస్థలపై, అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు సాగాయి. ఈ భారీ స్థాయి దాడులకు ఇజ్రాయెల్‌కు చెందిన 40 వరకూ ఫైటర్ జెట్ విమానాలను రంగంలోకి దింపారని ఇజ్రాయెల్ సైనిక విభాగం (ఐడిఎఫ్) ఓ ప్రకటన వెలువరించింది. నటాంజ్ అణు కేంద్రంతో సరఫరాల లింక్ ఉన్న ఓ స్థావరంపై కూడా ఇజ్రాయెల్ ఇప్పుడు దాడికి దిగింది. అన్నింటికి మించి ఇప్పుడు అరాక్ ప్రాంతంలోని ఐఆర్ 40 హెవీ వాటర్ రియాక్టర్‌పై బాంబుల దాడి కీలక పరిణామం అయింది. అరాక్ నగర శివార్లలో ఇది ఉంది. ఈ కేంద్రంలోనే ప్లూటోనియం ఉత్పత్తి జరుగుతోందనే వార్తల దశలో అప్పట్లో ఈ కేంద్రంలో అంతర్జాతీయ అణు సంస్థ నిశిత తనిఖీలు జరిగాయి. ఇప్పటికీ పర్యవేక్షణ సాగుతోంది. అయితే ఇప్పటికీ ఇక్కడ అణు బాంబు తయారీ పదార్థాల తయారీ జరుగుతోందని వెల్లడైంది. దాడుల తరువాత ఐడిఎఫ్ కీలక ప్రకటన వెలువరించింది. ఇప్పుడు అరాక్ స్థావరం ధ్వంసం అయిందని, ఇక్కడ ఎటువంటి ఉత్పత్తి లేకుండా పోయిందని వివరించారు. అయితే ఇక్కడ అణుతయారీ సంబంధిత ప్లూటోనియం ఉత్పత్తి ఏమి జరగడం లేదని ఇరాన్ చెపుతోంది. ఈ వాదనను ఇజ్రాయెల్ ఖండించింది. ఈ ప్రాంతంపై ఇజ్రాయెల్ దాడిని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఎ) ధృవీకరించింది. అయితే ఎటువంటి రేడియోధార్మిక దుష్ప్రభావం ఏదీ లేదని తెలిపారు. ఇప్పటికే ఇరాన్‌లోని నటాంజ్ అణు కేంద్రాన్ని దెబ్బతీసిన ఇజ్రాయెల్ ఇప్పుడు రెండోటార్గెట్‌గా అరాన్ స్థావరాన్ని ఎంచుకుని దాడులకు దిగింది. అయితే ఈ దాడి పట్ల ఇరాన్ అధికారికంగా స్పందించలేదు. అయితే తమ దేశ ఆత్మరక్షణకు, ఇరాన్ నుంచి ఇక ఎటువంటి అణు దాడులు ఉండకుండా చేసుకునేందుకు తాము ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరిట చర్య చేపట్టిన విషయాన్ని, ఇది కొనసాగుతున్న విషయాన్ని ఇజ్రాయెల్ సేనలు వెల్లడించాయి.

# నేనేం చేయలేదు.. భారత్-పాకే పరిష్కరించుకున్నాయి: ట్రంప్

%ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో నెలకొన్న భారత్-పాక్ ఉద్రిక్తతలపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. తాను చెప్తేనే రెండు దేశాలు యుద్ధాన్ని విరమించుకున్నాయని పదే పదే చెప్పుకున్న ట్రంప్.. ఎమైందో ఏమో కానీ.. ఇప్పుడు మాట మార్చారు. భారత్-పాక్ మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల సమయంలో తానేం చేయలేదని.. అమెరికా ప్రమేయం లేదని, వారే సమస్యను పరిష్కరించుకున్నారంటూ ఆయన చెప్పారు. బుధవారం ఓవల్ కార్యాలయంలో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌కు వైట్ హౌస్‌లో భోజనానికి ఆతిథ్యం ఇచ్చిన తర్వాత ట్రంప్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..
"నేను ఆయనను ఇక్కడకు తీసుకురావడానికి కారణం, యుద్ధంలోకి వెళ్లనందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేయాలనుకుంటున్నాను. ప్రధాన మంత్రి మోడీ కొద్దిసేపటి క్రితం వెళ్లిపోయారు. మేము భారత్ తో, పాకిస్తాన్‌తో వాణిజ్య ఒప్పందంపై పని చేస్తున్నాము. భారత్, పాకిస్తాన్ నాయకులు ఇద్దరూ చాలా తెలివైన వ్యక్తులు. ఉద్రిక్తత పరిస్థితులు అణు యుద్ధంగా మారే అవకాశం ఉన్న సమయంలో యుద్ధాన్ని ఆపాలని ఇద్దరు తెలివైన నేతలు నిర్ణయించారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శుక్రవారం 20 జూన్ 2025

# కామగ్రీవుని విద్యలు

**మణిసిద్ధుడు అనే యతి తన దగ్గరున్న మణి ప్రభావంతో లోకంలో జరిగే సంగతులన్నీ తెలుసుకోగలడు. ఆయన తనకు తోడుగా కాశీకి వస్తున్న గోపాలుడికి దారిమధ్యలో కనిపించిన వింతలన్నిటి వెనుక ఉండే కథలను వివరిస్తుంటాడు. ఈ కాశీమజిలీ కథలను పన్నెండు సంపుటాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. ప్రస్తుతం మీరు చదవబోయేది ఆరో సంపుటంలోని కథ.**

**అది విప్రకూటమనే గ్రామం. ఆ గ్రామవీధుల్లో దాదాపు మిట్టమధ్యాహ్నం కావస్తుండగా అరవై ఏళ్లకు పైబడిన వృద్ధుడొకడు చేతికర్ర సాయంతో నడుస్తున్నాడు. అతని పేరు కామగ్రీవుడు. ఆ గ్రామానికి కొత్తవాడు. అతను బాటవెంట నడుస్తుంటే ఒకచోట ఒక ఇంటివద్ద పన్నెండేళ్ల బాలిక ఆడుకుంటూ కనిపించింది. ఆమెను చూస్తూనే కామగ్రీవుడు మనసులో.. 'ఓహో! ఎంత చక్కగా ఉంది?! ఈమెను పెళ్లాడితే ఆరు నెలలకే కాపరానికి వస్తుంది. ఏడాది లోపులోనే పిల్లలను ఎత్తుకోవచ్చు' అనుకున్నాడు. ఆ పిల్ల దగ్గరికి వెళ్లి.. "బాలామణీ! నీ పేరేమిటి? ఈ ఇల్లు మీదేనా?! ఈ పూట నాకు భోజనం పెట్టగలవా?" అని ప్రశ్నించాడు.**



"నాపేరు సావిత్రి తాతగారూ! ఒక్కపూటేమి?! పది దినాలైనా మీరు మా ఇంట ఉండవచ్చు" అంటూ చేయి పట్టుకుని, ఆ బాలిక అతణ్ని లోనికి తీసుకువెళ్లింది. 'తాతా!' అన్నందుకు మనసులో నొచ్చుకున్నాడు కామగ్రీవుడు. కాళ్లు కడుక్కోవడానికి నీళ్లిస్తే పట్టుతప్పి చెంబు చెయ్యిజారిపోయింది. ఆ పిల్ల మరోసారి నవ్వి.. "బాగా అలసిపోయినట్లున్నారు తాతగారు!" అంటూ తానే అతని కాళ్లు కడిగింది. తనను పదేపదే 'తాతా!' అనడంతో ఉడుక్కుంటూ.. "నేను మరీ అంత ముసలివాణ్ని కాదే పిల్లా! అది సరే కానీ, నా ఎరుకలో ఒక మంచి సంబంధం ఉంది. పెళ్లాడతావా?" అని అడిగాడు కామగ్రీవుడు.

పెళ్లి మాటెత్తడంతో సావిత్రి సిగ్గుపడి లోపలికి వెళ్లిపోయింది. ఆమె తండ్రి అయిన భట్టపాదుడు వచ్చి, కామగ్రీవుడికి అతిథి సత్కారాలు చేశాడు. భోజనాదికాలు పూర్తయిన తరువాత నడవలో కూర్చోబెట్టి..

"ఏదో సంబంధం ఉందని మా అమ్మాయితో చెప్పారట. వివరాలు చెబుతారా?" అని అడిగాడు భట్టపాదుడు.

అందుకు కామగ్రీవుడు.. "ఇక్కడ కాదు. మనకు కొంత రహస్యమైన ప్రదేశం కావాలి" అన్నాడు. భట్టపాదుడు సంశయిస్తూనే అతణ్ని ఒక గదిలోకి తీసుకువెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత కామగ్రీవుడు తన కథ చెప్పడం మొదలుపెట్టాడు.

.."అయ్యా! మాది కాంచీపురం. చిన్నతనంలోనే తల్లిదండ్రుల్ని కోల్పోయాను. దిక్కులేని నన్ను బంధువులు పోషించారు. చదువు అబ్బలేదు. ఉన్న ఊళ్లోనే యాయవారం చేసుకుంటూ బతికేవాణ్ని. కానీ, నా తోటివాళ్లంతా ఉద్యోగస్తులై, వృత్తిలో గొప్పవారై.. పెళ్లిళ్లు చేసుకుని, పిల్లాపాపల్ని సాకుతుంటే నాకు తినడానికి కూడైనా లేకపోయిందని ఎంతో దుఃఖించాను. మా గ్రామంలో ఒక పండితుణ్ని ఆశ్రయించి.. 'డబ్బు సంపాదించడం ఎలా?' అని ప్రశ్నించాను. అందుకు ఆ పండితుడు నవ్వి.. 'ఒరేయ్ అబ్బాయ్! డబ్బు ఉండి కూడా దానం చేయనివాణ్ని, డబ్బు లేనప్పుడు తపస్సు చేయనివాణ్ని మెడకు రాయికట్టి నీళ్లలో పారేయాలని శాస్త్రం చెబుతున్నది. ఈ వయసులో నీకు చదువురాదు. అందుచేత తపస్సు చేయి. తపస్సు వల్ల సాధ్యం కానిది ఏదీ లేదు. నువ్వు హిమాలయాలకు పో. అక్కడ ఏ తపస్వి అయినా మంత్రం ఉపదేశిస్తే.. నీ కోరిక నెరవేరుతుంది' అని చెప్పాడు. దాంతో నేను చాలాకష్టాలు పడి కాశీ మీదుగా హిమాలయాలకు పోయాను. గంగోత్రికి సమీపంలో చాలామంది తాపసులు కనిపించారు. వారిలో కొందరికి శుశ్రూషలు చేశాను. కానీ ఎవరికీ నాపై అనుగ్రహం కలగలేదు. ఒకపక్క వయసు మీరిపోతున్నది. 'ఛీ! కోరుకున్న సంపదలు పొందలేని జన్మ ఎందుకు?' అని ఆత్మహత్యకు సిద్ధపడ్డాను. ఒక ఎత్తయిన కొండనెక్కి.. 'వచ్చే జన్మలో అయినా నన్ను భాగ్యవంతుణ్ని చేయి దేవా!' అని ప్రార్థించుకుని కిందికి దూకబోయాను. అప్పుడు.. 'వద్దు వద్దు. సాహసం చేయవద్దు' అనే మాటలు వినవచ్చాయి. ఆ దిక్కుకు వెళ్లి చూశాను. ఒక చెట్టుకింద డొంకలలో జడధారి అయిన తాపసి ఒకడు కనిపించాడు. నేను ఆయన ముందు మోకరిల్లి నా కథంతా చెప్పుకొని, రక్షించమని వేడుకున్నాను.

అందుకాయన.. 'మూరుడా! శాశ్వతమైన మోక్షాన్ని కాదని, అస్థిరమైన సంపదల కోసం ఇంతగా చింతించడం ఎందుకు? విను.. నేను కూడా ఒకప్పుడు సంపదల కోసం ఆశపడి ఇరవైఏళ్ల పాటు గురుకుల వాసం చేశాను. ఇంద్రజాల విద్య నేర్చుకున్నాను. దేశాలన్నీ తిరిగి కోట్లకొద్దీ ధనం పోగేశాను. కానీ దానితో తృప్తి పడలేకపోయాను. ఈ అరణ్యంలో దీర్ఘతముడనే మహర్షిని ఆశ్రయించి, ఎనిమిదేళ్లు శుశ్రూష చేశాను. ఆయన ఏం కావాలో కోరుకోమనేసరికి, పరకాయ ప్రవేశవిద్య అనుగ్రహించమని వేడుకున్నాను. ఆయన దానికి నవ్వి.. 'మానవులు వచ్చిన స్వర్గంతో తృప్తి పొందక, రాని నరకం కోసం ఆశపడుతుంటారు. బహుశా నువ్వు ఈ విద్యవల్ల రాజభోగాలు లభిస్తాయని భావిస్తున్నట్లున్నావు. సరే నీ ఇష్టం' అంటూనే నాకు మంత్రోపదేశం చేశాడు. నేను కొంతకాలం శ్రద్ధగా మంత్రాన్ని సాధన చేశాను. సిద్ధి పొందేలోపుగా నాలో వైరాగ్యం ఉదయించింది. దాంతో నిష్కామంగా తపస్సు చేసుకుంటూ ఉండిపోయాను. నువ్వు కూడా నాలాగే మోక్షం కోరుకో. సుఖపడతావు' అని బోధించాడు.

నేను అప్పటికీ ఆయనకేమీ ఎదురు చెప్పకుండా కొంతకాలంపాటు ఆయనకు సేవలు చేస్తూ గడిపాను. నా భక్తికి ఆయనెంతో సంతోషించాడు. ఏం కావాలో కోరుకోమన్నాడు. 'స్వామీ! మీవద్దనున్న విద్యలు రెండూ నాకు ప్రసాదించండి. వాటితో నేను సంపన్నుణ్ని అవుతాను' అని కోరాను.

దానికాయన.. 'ఈ వయసులో కోరకూడని వాటిని కోరుకున్నావు. నేను ఉపదేశించిన వెంటనే నీకు విద్యలు పట్టుబడతాయి. అయితే ఒక విషయం గుర్తుంచుకో. నీ నోటినిండా పళ్లు ఉన్నప్పుడే ఈ విద్యలు రెండూ నీకు ఫలిస్తాయి. ఒక్క పన్ను ఊడినా ఏమాత్రం ఉపయోగించవు' అంటూ విద్యలు బోధించాడు. నేను ఎంతో ఆనందంగా గురువుకు మొక్కి, కాశీకి పోయాను. మణికర్ణికా ఘట్టంలో స్నానం చేయడానికి వెళుతుండగా కాలు జారిపడ్డాను. దాంతో ముందుపన్ను ఊడిపోయింది. నాకు పట్టరానంత దుఃఖం వచ్చింది. అందరూ దెబ్బ తగిలిందేమో అనుకున్నారు. కానీ, పన్ను పోయినందుకు ఏడుస్తున్నానని తెలిసి, ఎగతాళి చేశారు. పోయిన పన్నుకోసం ఏడ్చి ప్రయోజనం ఏముంది?!.

నా విద్యలు నాకెలాగూ పనికిరాకుండా పోయాయి. పెళ్లి చేసుకుని, నాకు పుట్టబోయే పిల్లలకు నా విద్యలు నేర్పాలని నిర్ణయించుకున్నాను. తగిన పిల్లకోసం వెతుక్కుంటూ ఇంతదూరం వచ్చాను. చూడండి.. ఒక్క పన్ను ఊడిందన్న మాటే కానీ, నేనేమీ ముసలివాణ్ని కాను. అందుచేత మీ అమ్మాయి సావిత్రిని నాకిచ్చి పెళ్లి చేస్తే మీ పేరు చెప్పుకొని వంశం నిలబెట్టుకుంటాను"..

అప్పటిదాకా కామగ్రీవుడు చెప్పిన కథ విని, భట్టపాదుడు తలపంకించాడు. కొంచెంసేపు మౌనం వహించాడు. ఆ తరువాత..

"వెనకటికి ఒకావిడకు 'నీ కూతురి కడుపున చక్రవర్తి పుడతాడు' అని ఎవరో జోస్యం చెప్పారట. ఆ మాట చాటుగా విన్నవాడొకడు.. తాను శివుడినుంచి వరం పొందానని, తనకు పుట్టబోయే కొడుకు చక్రవర్తి అవుతాడని నమ్మబలికాడట. ముక్కూమొఖం తెలియని అతనికి.. ఆ అమాయకపు తల్లి తన కూతురినిచ్చి పెళ్లి చేసింది. ఆనక వీడు దర్జాగా ఓ కొడుకుని కని.. 'చక్రవర్తి' అని పేరుపెట్టాడట. అలా తన వరం సార్థకమైందని నలుగురికీ చెప్పాడట. మీరు చెప్పింది కూడా అలాగే ఉంది. ఏవేవో విద్యలు తెలుసని చెబుతున్నారు. అందులో నిజమెంతో తెలియదు. తెలిసినా మీలాంటి వృద్ధుడికి.. నా కూతురిని ఇవ్వలేను" అని తెగేసి చెప్పాడు.

కామగ్రీవుడు చేసేదేం లేక, ఆ ఊరినుంచి కదిలాడు.

పొలిమేరలకు చేరుకునేసరికి, భట్టపాదుని శిష్యులిద్దరు భద్రుడు, శరభుడు అనేవాళ్లు కామగ్రీవుణ్ని కలుసుకున్నారు. వాళ్లిద్దరూ అంతకుముందు తమ గురువుతో అతను జరిపిన సంభాషణను చాటుగా విన్నారు. అతని వద్దనున్న విద్యలను ఆశించి వచ్చారు.

"ఏమిటి అబ్బాయిలూ! మీ గురువుగారు మనసు మార్చుకున్నాడా!? నాకు పిల్లనిస్తానంటున్నాడా?!" అని ప్రశ్నించాడు.

అందుకు భద్రుడు.. "లేదు స్వామీ! మీ సంబంధం చాలా మంచిదని, మా గురువుగారికి ఎంతో చెప్పిచూశాం. కానీ ఆయన మా మాటలు వినిపించుకోలేదు. మీకెలాగైనా పెళ్లి చేసితీరాలని మాకిద్దరికీ గట్టి సంకల్పం కలిగింది. అందుకే వెంటబడి వచ్చాం. దయచేసి మమ్మల్ని మీ శిష్యులుగా స్వీకరించండి. మీతో కూడా ఉండి, మీ గురించి గొప్పగా చెప్పి.. మీ పెళ్లి జరిగేలా చూస్తాం" అని చెప్పాడు. కామగ్రీవుడు అయిష్టంగానే అంగీకరించాడు. భద్ర, శరభులిద్దరూ కామగ్రీవుని వెంట అనేక గ్రామాలు తిరిగారు. ఎక్కడ మంచి సంబంధం ఉందని తెలిసినా వెళ్లి, తమ గురువు గురించి పెళ్లివాళ్ల వద్ద గొప్పగా పొగిడి చెప్పేవాళ్లు. కామగ్రీవుని పరోక్షంలో.. 'ఆయన ముసలివాడు. మీ పిల్లను ఇవ్వవద్దు' అని చెప్పేవాళ్లు.

ఎంతకాలం ప్రయత్నించినా కామగ్రీవునికి ఒక్క సంబంధమూ కుదరలేదు. చివరికి అతనికి అంత్యకాలం సమీపించింది. చనిపోయేముందు శిష్యులిద్దరూ బతిమాలుకున్నారు. దాంతో వృథా పోనివ్వడం ఎందుకని.. కామగ్రీవుడు తన ఇంద్రజాల విద్యను భద్రునికి, పరకాయప్రవేశ విద్యను శరభునికి ఇచ్చి తనువు చాలించాడు. ఆ తరువాత ఒకనాడు శరభుడు.. "మిత్రమా! నాకు మొదటినుంచీ ఇంద్రజాలం అంటే అభిమానం. కానీ, గురువుగారు ఆ విద్య నాకివ్వలేదు. మనం విద్యలు మార్చుకుందామా?" అని అడిగాడు.

అందుకు భద్రుడు.. "సరే.. ముందుగా నువ్వు నీ విద్యను నాకివ్వు. ఆ తరువాత నేనిస్తాను" అన్నాడు. "తీరా నేనిచ్చిన తరువాత.. నువ్వు ఇవ్వకుండా పారిపోతే నా గతేం కాను".. అనుమాన పడ్డాడు శరభుడు.

"ఎందుకొచ్చిన గోల?! గురువుగారు మనకు ఆ విద్యలే ఏరికోరి ఎందుకిచ్చారో తెలియదు. మధ్యలో మార్చుకోవడం ఎందుకు? ఇలాగే కొనసాగుదాం" అన్నాడు భద్రుడు చివరగా. కానీ, శరభుడు విడిచిపెట్టలేదు. వద్దన్న కొద్దీ వెంటబడసాగాడు.

కనాడు ఇద్దరూ అడవిమార్గం వెంట వెళుతుండగా.. భద్రుడు తన ఇంద్రజాల విద్యతో ఒక పట్టణాన్ని సృష్టించాడు. విశాలమైన రాజవీధులతో, రత్నాల మేడలతో, మనోహరమైన రథాలు, అశ్వాలు, పల్లకీలతో ఆ పట్టణం అలరారుతున్నది. రాజభటులు ఉద్వేగంతో పరుగులు పెడుతున్నారు. కొందరు శరభుని వద్దకు వచ్చి.. "అయ్యా! మీకేమైనా వైద్యం తెలుసా? మా మహారాజుగారికి ప్రాణాల మీదకు వచ్చింది. రక్షించగలరా?" అని అడిగారు. శరభుడు తనకు వైద్యం తెలుసునంటూ వారితోపాటు రాజభవనానికి వెళ్లాడు. అప్పటికే రాజు మరణించాడు. ఇదే మంచిసమయం అని భావించి, శరభుడు తన శరీరాన్ని వేరేచోట దాచిపెట్టి, ఆ రాజు శరీరంలో పరకాయ ప్రవేశ విద్యద్వారా ప్రవేశించాడుఅతని చర్యలన్నీ రహస్యంగా గమనిస్తున్న భద్రుడు.. దాచిపెట్టిన శరభుని శరీరాన్ని తలకిందులుగా ఒక చెట్టుకు కట్టేశాడు. తన దారిన తాను పోయాడు. ఒకరోజు గడిచింది. ఇంద్రజాలం ముగిసిపోయింది. కపటరాజు దేహం మాయమైపోయింది. శరభుడు నిలవలేక, తిరిగి తన దేహంలోకి వచ్చేశాడు. అప్పటికి తాను తలకిందులుగా వేలాడుతుండటాన్ని గమనించి.. 'అయ్యో! ఇది నిజమైన పట్టణమని నమ్మి ఎంత మోసపోయాను?! ఇక మీదట ఆ మాయలమారి భద్రుని వెంట తిరగకూడదు' అనుకున్నాడు.

## అరశేతుల ఎంటికలు ఎందుకు మొలవవో గమ్మతిగా జెప్పిన బీర్బల్



చెన్నాల్రామలింగంను కిష్ణదేవరాయలు ఎట్ల గొట్టుగొట్టుగ అడుగుతుండెనో.. అకుబరు గూడ బీరుబలును గట్లనే అడుగుతుండె. గట్లనె ఒకపారి అందరు దివానంల గూకొని ఉన్నరు. అందరు సలాం బెట్టినంక, అకుబరు.. "ఇగో బీరుబల్! నాకొక ముచ్చట దెల్సుకోవాలనుంది. నువ్వు మస్తు దిమాకున్నాయినెవు గదా! జరంత జెప్పు. నువ్వు అచ్చంగ జెప్తే ఇనాం గూడ ఇత్త" అన్నడు. బీరుబలుకు తప్పదాయె! "గట్లనే హుజూర్! అడుగుండ్లి.. కోషిశ్ జేత్త" అన్నడు బీరుబలు వంగివంగి సలాం జేసుకుంట. "ఏం లేదు! మస్తు దినాలకెల్లి నా మతిల ఓ ముచ్చటున్నది. ఎంతకు సమజయితలేదు. సోచాయించి.. సోచాయించి దిమాక్ ఖరాబ్ అయితంది. అందుకే ఆకరుకు నిన్నడుగుతున్న. నా పెయ్యి మీద అన్ని తావులల్ల ఎంటికెలుంటయి గద.. అంటె నెత్తి మీద జుట్టు.. కండ్ల బొమ్మలు.. చాతి మీద, చేతి మీద, చెవుల మీద, ముక్కు మీద.. ఇట్ల ఒక్కోల్లకు ఒక్కోతాన ఉన్నయి గదా! మరి నా అరిశేతులల్ల ఎందుకు లెవ్వు!?" అంట అడిగిండు. బీరుబలు దిమాక్ ఎక్వ ఉన్నోడాయె. ఏదన్నా రాజుతోని ముచ్చటనాయె.. "హుజూర్! దానాలు శేశి శేశి.. మీ అరిశేతులల్ల ఎంటికలు మొలుత్తలేవు. మీ దానాలు గసోంటియి మరి" అన్నడు. అకుబరు గూడా తెలివితక్వోడేం గాకపాయె.. "గట్లనా.. అయితే మరి నీ శేతులల్ల ఎంటికలు ఎందుకు లేవు!?" అంట అడిగిండు. ఎంటనే బీరుబలు.. "హుజూర్! మీరిచ్చిన దానాలు పట్టిపట్టి నా శేతులల్ల గూడ మొలువవలే! అంతా మీ దయ హుజూర్!" అంట అన్నడు. మస్తు మెచ్చిన అకుబరు బల్లె ఇనామిచ్చిండు బీరుబలుకు.


## ఎక్స్‌కర్షన్ వెళ్తానంటే.. నాన్న ఎప్పట్లాగే

# 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్మూ ఇచ్చాడు..

నేనెప్పుడూ మా డిప్యూటీ హెడ్‌మాస్టర్ వరదారెడ్డి సార్‌ను.. "ఎందుకు సార్ మన బళ్లె మమ్ములను ఎక్స్‌కర్షన్‌కు అసల్కే పంపరు?" అని అడిగేదాన్ని. దానికాయన నవ్వి.. "తరువాత చెప్త!" అంటూ చాలా కూల్‌గా దాటవేసేవారు. ఓసారి గట్టిగానే అడిగాను. "అన్ని స్కూళ్లలో పిల్లలనుఎక్కడికన్న ఎక్స్‌కర్షన్ పంపుతరట గద సార్! మీరు ఎందుకు పంపరు?" అని.

ఈసారి ఆయన దాటవేయలేదు. "మన బళ్లె మొగపిల్లలు, ఆడపిల్లలు కల్సి చదువుకుంటరు. మొగపిల్లలను పంపి.. ఆడపిల్లలను పంపకుంటె అదొక లొల్లి. పంపిస్తే వయసుల ఉన్న పోరలు ఆడపిల్లల ఎంబడి వడుదు, లవ్‌లెటర్లు.. ఇంకో లొల్లి! అది గాకుండ మనోళ్లు నీళ్లను జూస్తె ఆగరు. అండ్ల మునిగి సస్తే ఎవలు జిమ్మెదారీ?! చెట్లెక్కుతరు, గుట్టలెక్కుతరు.. మోరుదోపు ఏషాలేసి కాలో చెయ్యో ఇరగ్గొట్టుకుంటరు. ఊరు గాని ఊళ్లె ఎవలు సావాలె? నువ్వు చిన్నపిల్లవు, నీకు తెల్వదు. మీ నాన పెద్ద దొరేనాయె.. మీరు మీరు పోరాదుండి!".. అంటూ కడుపు నిండాక, పెరుగన్నం కలిపి నోట్లో పెట్టినంత వివరంగా చెప్పాడు. నాకు సగం అర్థం అయి సగం కాకపోయినా.. 'అయ్యో! సారుకు ఎంత కష్టం! ఎన్ని ఆలోచించాలె మా కోసం!' అనుకుని ఊరుకున్నాను. ఆ తరువాత నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు మాకు తెలుగు చెప్పే సదాశివరావు సార్, ఇంకా కొందరు విశ్వ హిందూ పరిషత్‌వాళ్లు కలిసి శ్రీశైలం, నాగార్జునసాగర్ ట్రిప్ ఏర్పాటు చేశారు. కొందరు టీచర్లు కుటుంబాలను కూడా తీసుకు వచ్చారు. అది స్కూల్ తరఫున ఏర్పాటుచేసిన ఎక్స్‌కర్షన్ కాదుగానీ, బస్సు నిండటం కోసం కొందరు విద్యార్థులను కూడా తీసుకెళ్లాలని నిర్ణయించి, గొప్ప డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చారు. పెద్దవాళ్లకు ఎంత తీసుకున్నారో చెప్పలేదు. విద్యార్థుల్లో ఎవరైనా వస్తే మాత్రం.. డబ్బు అయిదు రూపాయలు కడితే చాలు! తిండికీ, ఏవైనా కొనుక్కోవడానికీ ఎక్స్‌ట్రా ఎవరి డబ్బులు వాళ్లే పెట్టుకోవాలి. అయితే అప్పట్లో ఆ డబ్బు కట్టే స్తోమత కూడా చాలామందికి లేదు. మేమేమీ మినహాయింపు కాదు. ఆ ట్రిప్‌కు వెళ్లాలని నాకు ఎందుకో బాగా అనిపించింది. నాగార్జునసాగర్ గురించి సాంఘిక శాస్త్రంలో 'బహుళార్థ సాధక ప్రాజెక్టులు' అనే పాఠంలో చదువుకున్నాను గనుక తప్పకుండా చూడాలని కోరిక. అసలు అదనే కాదు.. ఎటైనా కొత్త ప్రదేశం వెళ్లాలని. ఏ ఊరైనా పర్వాలేదు.. ఓ కొత్త ప్లేస్ చూడాలి. అంతే! ఇంట్లో అడిగితే.. నాన్న ఎప్పట్లాగే 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్మూ ఇచ్చాడు. అదీ.. చాలా సున్నితంగా!

"ఇప్పుడు వరి కోతలయితున్నయ్! అయినాక జీతగాళ్లకు జీతాలిచ్చి, కొన్ని ఒడ్లు బియ్యం పట్టిచ్చి, కడుమవి అమ్మినాక పైసలొస్తె అట్లనే పోదువు తియ్యి!''



అన్నడు. మధ్యలో పీల్వయ్ సేటు (పంటకు ముందే అప్పిచ్చి.. పంట వచ్చాక ఎక్కువ వడ్లు వసూలుచేసే వ్యాపారి)కే ఎక్కువ డబ్బులు పోయే స్టెప్ నాన్న నాకు చెప్పలేదు. 'రాముడు మంచి బాలిక' (నా పేరు రాముడు కూడా) గనుక కన్విన్స్ అయి ఊరుకున్నాను.

ఈలోగా టీచర్ల పిల్లల్లో మా దోస్తులు కొందరు.. "ఏయ్ రమా! మేం ఎక్స్‌కర్షన్ పోతున్నం. నువ్ ఒస్తలేవా నోయ్?! అరె.. మంచిగుంటదట పోదాం రారాదబ్బా! నువ్ చూసినవన్ని రాస్తవ్ గద. కిటికీ పక్కన సీట్ తీసుకో కావాల్నంటె! మంచి డ్రెస్సులు తెచ్చుకో! తినేటందుకు అప్పాలు గిట్ల మేం తెస్తం తియ్యి!".. అంటూ నా కలలు కూడా వాళ్లే ఈస్ట్‌మన్ కలర్‌లో కనడం మొదలుపెట్టారు. నాకు ఇజ్జత్‌కే సవాల్ అయింది. అమ్మను ఆశ్రయించాను. ఎప్పుడూ అత్యవసర నిధి నుంచి గ్రాంట్ మంజూరు చేసే అమ్మ కూడా.. "ఏదో బట్టలు సదిరి పెడ్త. అప్పాలు చేసిస్త గనీ.. గన్ని పైసలు నా దగ్గర లెవ్వు బిడ్డా!" అని చేతులెత్తేసింది. వెంటనే నేనొక కార్యాచరణకు సిద్ధపడ్డాను. అలకలూ, అన్నం తినకుండా పడుకోవడాలూ మనకు జాన్తా నై! ఏదిచేసినా తిండి రొటీన్ దెబ్బతినకూడదు. ఆ ముందు నెలలోనే 'మల్లమ్మ కథ' అనే పాత సినిమా మా జయలక్ష్మీ టాకీసులో చూసిన అనుభవంతో.. ఇక 'జై శారదా!' అనుకుని.. లేచాక పళ్లు తోముకునే దగ్గరినుంచీ స్కూల్‌కు తయారవుతూ అమ్మతో జడలు వేయించుకున్నా, స్కూల్ నుంచి ఇంటికి వచ్చాకా, రాత్రి భోజనానికి పిలిచినా, పడుకునే ముందు కూడా.. ఓ మూడ్రోజులు "శ్రీశైలా మల్లయ్యా! దైవమే నీవయ్యా! శ్రీభ్రమరాంబతో వెలసిన జంగమయ్యా!" అంటూ ఆ సిన్మాలోని పాటను తారస్థాయిలో పాడటం మొదలుపెట్టాను.

ఈ రకమైన హింస వాళ్లు ఊహించలేదు. అయినా వాళ్లేమీ చేయలేకపోయారు. చివరికి ఆ గోల పడలేక మా నానమ్మ.. "చిన్నపిల్లను ఎంతకని సతాయిస్తరు?! పాపం ఊరికె మిడుకుతున్నది! బస్సుకు కట్టే పైసలు నేనిస్త తియ్యి! పై ఖర్చులు మీ నాన్ననో, అమ్మనో అడుక్కో!" అని దీక్షను విరమింపజేసింది. అలా.. మొత్తానికి నా ఎక్స్‌కర్షన్ ప్రయాణం ఖాయం అయింది.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శుక్రవారం 20 జూన్ 2025

# ఉత్తమ ఇల్లాలు



**మణిభద్ర అగ్రహారంలో ఉండే దేవశర్మకు మతి చలించింది. 'అంతా విచిత్రమే' అని గొణుక్కుంటూ దేశాటన చేస్తుండేవాడు. అతనికి'అంతా దైవాధీనం', 'ఎవరికెవరూ లేరు' అని గొణుక్కునే మరో ఇద్దరు పిచ్చివాళ్లు తోడయ్యారు. దైవాధీనానికి అనుకోకుండా రాకుమారి మాలతితో పెళ్లయింది. ఆ తరువాత అడవిలో ఒక మర్రిచెట్టు వద్దనుంచి మాలతిని రక్షించారు వాళ్లు ముగ్గురూ."నాన్నా! ఎందుకలా చేశారు? దైవ సపర్య చేయాలని చెప్పి.. నన్ను అర్ధరాత్రివేళ చీకట్లో తీసుకువెళ్లింది అందుకా?! ఆవేళ జరిగింది పూజ కాదా?! నా పెళ్లా?! ఇలాంటి పరువు తక్కువ పని ఎందుకు చేశారు?!" తీవ్రంగా ప్రశ్నించింది మాలతి.సమాధానం చెప్పలేక తల దించుకున్నాడు మందపాలుడు. కూతురు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తల్లి ఇలా చెప్పుకొచ్చింది.**

"నీ చిన్నతనంలో మన రాజ్యానికి విదేశాలనుంచి గొప్ప జ్యోతిషుడు వచ్చాడు. మీ నాన్నగారు నీ జాతకాన్ని ఆయనకు చూపించారు. ఆయన మనకు తెలియని భాషలో ఏదో రాసి ఇచ్చారు. అప్పుడు మీ నాన్నగారు ఆ భాష తెలిసిన ఒక పండితుణ్ని రప్పించి.. అందులో ఏముందో చదివించారు. అందులో నీ మొదటి భర్త పెళ్లినాడే మరణిస్తాడని, నీకు రెండోపెళ్లి తప్పదని రాసి ఉన్నది. నీకు వైధవ్యదోషం తప్పించేందుకే మీ నాన్నగారు ఆ పిచ్చివాడికిచ్చి నీకు మొదటి పెళ్లి జరిపించారు" అని చెప్పింది.ఇంతలోనే ఏమనిపించిందో ఏమో కానీ మహారాజు వైపు తిరిగి.."ఇప్పుడు జరిగింది చూస్తుంటే అంతా తారుమారుగా ఉంది. పోనీ మరోసారి ఆయనేం రాశారో చదివించకూడదా ప్రభూ!" అన్నది మహారాణి."నిజమే!" అంటూ మందపాలుడు అప్పటికప్పుడు ఆ భాష తెలిసిన మరో పండితుని కోసం కబురు చేశాడు.ఆ పండితుడు వచ్చి జాతక ఫలితాన్ని చదివాడు.

"ఇంతకుముందు చదివిన వారెవరో కానీ కొంచెం తికమక పడ్డట్లుగా ఉన్నారు మహారాజా! యువరాణిగారి భర్త చక్రవర్తి అవుతాడని ఇందులో రాసి ఉంది. రెండోసారి పెళ్లాడాలని ప్రయత్నించినవాడు వెనువెంటనే చస్తాడట" అన్నాడాయన."ఇది కూడా తప్పే! మొదటిసారి పెళ్లాడింది ఈ పిచ్చివాణ్ని. వీడు చక్రవర్తి అవుతాడా?!" విసుగ్గా అన్నాడు మందపాలుడు.

"చక్రవర్తి కాకపోయినా, వెర్రివాడయినా నా భర్తను నేను విడిచిపెట్టలేను. రెండోసారి మీరు జరిపింది నిజమైన పెళ్లి కాదు. నాన్నా! దయచేసి చెప్పండి.. ఈ ముగ్గురిలో నా భర్త ఎవరు?" దీనంగా అడిగింది మాలతి.మందపాలుడు అయోమయంగా ముఖం పెట్టాడు."అమ్మాయీ! ఆవేళ చీకటిలో నేను ముఖం సరిగా చూడలేదు. వాళ్లలో నిన్ను పెళ్లాడింది ఎవరో పోల్చుకోలేను. అయినా పిచ్చివాణ్ని వరించి నువ్వేం సుఖపడతావమ్మా?! హాయిగా మరో పెళ్లి చేసుకో. లేదంటే నువ్వు మాకు బరువు కాదు" అన్నాడు వేదనగా."వద్దు నాన్నగారూ! నేను నా భర్త ఎవరో తెలుసుకోవాలి. ఆయననే సేవించి నా జన్మ చరితార్థం చేసుకోవాలి".. దృఢంగా చెప్పింది మాలతి.ఆ తరువాత 'అంతా విచిత్రం, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అని ఎప్పుడూ పలికే ఆ పిచ్చివాళ్లు ముగ్గురినీ కోటలో ప్రవేశపెట్టారు. ఎందరో రాజవైద్యులు వారి పిచ్చి కుదర్చాలని ప్రయత్నిస్తున్నారు. రాకుమారిగా భోగాలు అనుభవించాల్సిన మాలతి, నారచీరలు ధరించి విరాగిణిలా మారి.. వాళ్లను సేవిస్తుండేది.కొంతకాలం బాగానే గడిచింది. ఒకరోజు తెల్లవారేసరికి ఆ ముగ్గురూ కోటలోనుంచి మాయమయ్యారు. విరాగిణిగా మారిన మాలతి కూడా ఎవరికీ తెలియకుండా వాళ్లను వెతుక్కుంటూ బయలుదేరింది.అనేక గ్రామాల్లో సంచరించి, ఎన్నో కష్టాలు భరించిన తరువాత.. ఆమె కృషి ఫలించింది. ఒక గ్రామంలో వాళ్లు ముగ్గురినీ ఆమె కనుక్కున్నది. మళ్లీ వాళ్లకు సేవలు చేయడంలో నిమగ్నమైంది. ఆ గ్రామంలోని ప్రజలే ఆ ముగ్గురికీ ఆహారం సమకూర్చి పెడుతుండేవారు.

అలా ఉండగా ఒకసారి ఆ గ్రామానికి.. దేశాటనలో ఉన్న భట్టి విక్రమార్కులు వచ్చారు. ఆ పిచ్చివాళ్లను, మాలతిని చూసి.. అసలు సంగతేమిటో తెలుసుకోవడానికి వాకబు చేయసాగారు.

"అమ్మాయీ! నిన్ను చూస్తుంటే గొప్పింటి బిడ్డలా ఉన్నావు. నీకింత కష్టం ఎందుకు వచ్చింది?! వీరు విక్రమార్క మహారాజులవారు వీరితో చెప్పుకో అమ్మా!" అన్నాడు భట్టి.

విక్రమార్కునికి మరోసారి నమస్కారం చేసి..

"మహాప్రభూ! నేను నా కష్టాన్ని ఎవరితోనూ చెప్పాలని అనుకోలేదు. కానీ, మీరు నా తండ్రిలాంటి వారు. మీతో చెప్పకుండా ఉండటం మంచిది కాదు కనుక, చెబుతున్నాను" అంటూ మాలతి తన కథనంతా వివరంగా చెప్పింది. పూర్తయిన తరువాత..

"ప్రభూ! వీళ్లు ముగ్గురిలో నా భర్త ఎవరో మీరే నిరూపించి చెప్పాలి" అని కోరింది.

"అమ్మాయీ! నీ కష్టాన్ని తొలగించకుండా మేం ఉజ్జయినికి తిరిగి పోయేది లేదు" అని విక్రమార్కుడు అభయమిచ్చాడు.

### ఆ ముగ్గురినీ తేరిపార చూసి..

"ప్రభూ! వీళ్లను చూస్తే కులీనుల్లా ఉన్నారు. సామాన్యులు మాత్రం కాదు. ముఖ్యంగా దైవాధీనాన్ని ఎక్కడో చూసినట్లుంది. కానీ, ఎందుకు వీళ్లిలా పిచ్చివాళ్లుగా మారారో తెలుసుకుంటే తప్ప ఈ చిక్కుముడి విడిపోదు" అన్నాడు భట్టి."పోనీ ఒక్కసారి వాళ్లనే పలకరించి చూడకూడదా?!" అన్నాడు చిరునవ్వు చిందిస్తూ విక్రమార్కుడు.

భట్టి వాళ్లతో మాట్లాడాలని ప్రయత్నించాడు. కానీ, వాళ్లు ముగ్గురూ అదే పాత పాట పాడారు. 'అంతా విచిత్రమే, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అన్న మూడు మాటలూ తప్ప మరో మాట లేదు.

"ఈ మాటలకు ఏదో అర్థం ఉండకపోదు. పిచ్చి పట్టేంతగా వీళ్ల మనసులు చెదిరిపోయిన తరువాతే ఈ మాటలు పుట్టి ఉంటాయి. అవేమిటో కనుక్కోవాలి" అన్నాడు భట్టి.

విక్రమార్కుడు తల ఊపాడు. అప్పటినుంచి ఆ ముగ్గురూ ఎక్కడికి వెళ్తే అక్కడికి మాలతితో పాటుగా భట్టి విక్రమార్కులు కూడా అనుసరిస్తూ వెళ్లసాగారు. కొంతకాలానికి వారంతా జయంతమనే పట్టణానికి చేరుకున్నారు.

అక్కడికి చేరిన రెండోరోజునే రాజవీధిలో పెద్ద కోలాహలం బయల్దేరింది. పట్టణాన్నేలే బలవర్ధన రాజుకు సంతానం లేదు. అందువల్ల ఆయన తన వారసుణ్ని ఎంపిక చేయడానికి గానూ.. పట్టపుటేనుగుకు బంగారు కలశాన్ని, పూలదండను ఇచ్చి పంపాడు. ఆ ఏనుగు కలశంలోని నీటిని ఎవరిపై అభిషేకించి, పూలదండ వేస్తుందో.. వాళ్లే ఆ రాజ్యానికి తదుపరి రాజు అవుతాడు.

ఏనుగు ఎన్నిక చేయబోతున్నదనే సరికి పట్టణంలో ఉండే కొందరు పౌరులకు ఆశ పుట్టింది. ఆ ఏనుగును మాయచేసి దండ వేయించుకోవాలని ప్రయత్నించ సాగారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఏనుగు వారినెవరినీ ఎన్నిక చేయలేదు.

సరాసరి దైవాధీనం వద్దకు పోయింది. అతడి శిరస్సుపై కలశ జలాన్ని పోసి, మెడలో మాల వేసింది. రాజభటులు వచ్చి, అంబారీ ఎక్కమని ప్రార్థించారు. కానీ, అతడు వాళ్ల మాటలేమీ పట్టించుకోలేదు. ఎప్పటిలాగానే 'అంతా దైవాధీనం' అంటూ కూర్చున్నాడు.

సంగతి తెలిసి, బలవర్ధనుడు హతాశుడయ్యాడు.

"మరోసారి ఏనుగును సిద్ధం చేయండి. మరొకరిని ఎంపిక చేస్తుందేమో చూద్దాం" అని ఆజ్ఞాపించాడు.

కానీ, భటులు తెచ్చిన వర్తమానాన్ని విన్న తరువాత అప్పటివరకు కొలువులోనే ఉన్న విజయవర్ధనుడు అనే వ్యక్తి పైకి లేచాడు.

"ఆయన ఎక్కడున్నాడో నాకు చూపించండి" అంటూ దారి తీశాడు.

దూరం నుంచే చేతులు జోడించి.. "భూపాలదేవ చక్రవర్తీ జయము జయము!" అని దైవాధీనాన్ని పిలిచాడు.

అతనిలో మాత్రం ఏ కదలికా లేదు.

అప్పుడు విజయవర్ధనుడు ఒక పద్యం చదివాడు. ఆ పద్యానికి అర్థం ఏమిటంటే..

"ఓ భూపాలదేవ చక్రవర్తీ! ఆడవారిలో చెడ్డగుణాలను ఏకరవు పెట్టడం గొప్పతనం అనిపించుకోదు. ఉత్తములైన స్త్రీలవల్లే ఈ లోకంలో ధర్మం పాలించబడుతున్నది. ఇక్కడ బంధాలు %--% బాంధవ్యాలు అన్నీ దైవాధీనమే! కానీ, నిజానికి ఎవరికి ఎవరూ లేరు. సముద్రంలో కెరటాల్లా సంసారంలో కూడా కష్టసుఖాలు కలుగుతుంటాయి. వీటన్నిటినీ చూస్తూ కర్మగతిని అనుసరించి పోవడమే తప్ప.. ఒక్క నిట్టూర్పు విడిచి వైరాగ్యాన్ని తెచ్చుకునేందుకు కూడా మానవునికి స్వాతంత్ర్యం లేదు. ఈ విషయాన్ని గుర్తెరిగి ప్రజలను చక్కగా పాలించి, కీర్తి గడించు"

.. ఈ పద్యం విజయవర్ధనుని నోటివెంట వస్తూనే దైవాధీనానికి పిచ్చి కుదిరిపోయింది. వెంటనే తన మంత్రిని చేరుకుని..

"విజయవర్ధనా! కుశలమా?" అని అడిగాడు.

దైవాధీనంతోపాటు దేవశర్మ, 'ఎవరికెవరూ లేరు' కూడా ఒకేసారి మామూలు వాళ్లయ్యారు.

జరుగుతున్నదంతా చూస్తూ మాలతి, భట్టి విక్రమార్కులు ఆశ్చర్యపోయారు. దూరాన నిల్చుని చూస్తున్న పౌరులకు కూడా ఏ విషయమూ సరిగా అర్థం కాలేదు.

### అప్పుడు విక్రమార్కుడు..

"భూపాలదేవా! మీ విజయవర్ధనుల వారు చదివిన పద్యంలో 'ఉత్తములైన స్త్రీలవల్లనే లోకంలో ధర్మం రక్షించబడుతున్నది' అని చెప్పారు. ఆ ఉత్తమ స్త్రీ ఇదిగో.. ఈమె పేరు మాలతి. మీ ఇల్లాలు" అన్నాడు.

మాలతి తన భర్తకు నమస్కారం చేసింది. భూపాల దేవుడు ఆమెను స్వీకరించాడు. ఆ తరువాత తాను పిచ్చివాడిగా ఎలా మారాడో స్వయంగా వివరించాడు.

"నేను రాజ్యానికి వచ్చిన చాలాకాలం తరువాత కూడా వివాహం చేసుకోలేదు. పిల్లల కోసమైనా పెళ్లి చేసుకోమని మా విజయవర్ధనుడు ఎప్పుడూ హెచ్చరించేవాడు. కానీ, నేనతని మాటలు లెక్క చేయలేదు. పైగా ఆడవాళ్లు దుష్టులనీ, వాళ్ల మనసులు ఎప్పుడెలా మారిపోతాయో చెప్పలేమని, వాళ్ల సాంగత్యంలో మగవాడు పూర్తిగా చెడిపోతాడని వాదించేవాణ్ని. నన్ను ఒప్పించడానికి విజయవర్ధనుడు ఎన్నెన్నో ప్రయత్నాలు చేసేవాడు.

ఒకరోజున గొప్ప సిద్ధపురుషుణ్ని తీసుకువచ్చాడు. ఆయనతో కూడా చాలాసేపు వాదించాను. చివరికాయన..

'దైవాధీనమై నడిచే జగత్తులో పురుషప్రయత్నం నామమాత్రమే' అన్నాడు. ఇందాకా విజయవర్ధనుడు చదివిన పద్యాన్ని చదివి వెళ్లిపోయాడు. నేనాయన వట్టి వెర్రివాడని అనుకున్నాను.ఆ రాత్రి నేను నిద్రిస్తుండగా ఏదో ఒక మహాశక్తి నా చేయి పట్టుకుని లేపింది. నన్ను చాలాదూరం నడిపించింది. ఎంతసేపు నడిచానో నాకే తెలియదు. తెల్లవారి చూసేసరికి మానవ మాత్రులెవరూ ఒక్కరాత్రిలో నడవలేనంత దూరం వచ్చేశానని అర్థమైంది. దైవమంటూ ఒకటి ఉంటే ఆ వేళ నన్ను చేయిపట్టుకుని నడిపించిందే అయి ఉంటుందని అనిపించింది. అప్పటినుంచి అంతా దైవాధీనం అన్నమాటనే తలుచుకుంటూ ఉండిపోయాను" అని చెప్పాడు.

"మీరు మాయమైన తరువాత, ఆ సిద్ధపురుషుడే నాకు ఆ పద్యాన్ని చదివితే మీరు బాగవుతారని చెప్పాడు మహారాజా! దానివల్లనే మిమ్మల్ని, మన రాజ్యాన్ని కాపాడుకోగలిగాను" అన్నాడు విజయవర్ధనుడు.

ఆ తర్వాత దేవశర్మ తాను 'అంతా విచిత్రమే' అంటూ ఉండిపోవడానికి మూలమైన కథను వినిపించాడు. ఆ తరువాత వంతు.. 'ఎవరికెవరూ లేరు' అని పలికే వ్యక్తిది. ఆయన అసలుపేరు నవకుబేరుడు. గొప్ప వర్తకుడు. బహుకుటుంబీకుడు.

వార్ధక్యదశ సమీపిస్తున్నా కుటుంబం కోసమే డబ్బు కూడబెట్టేవాడు. బీదసాదలకు దానధర్మాలు చేసేవాడు కాదు. డబ్బు ఖర్చయిపోతుందని పుణ్యకార్యాలకు దూరంగా ఉండేవాడు. కాశీ రామేశ్వరాలు చూసిన పాపాన పోలేదు.

"భూపాలదేవునిలాగే నాకు కూడా ఒక సిద్ధపురుషుని వల్ల జ్ఞానోదయమైంది. ఏ కుటుంబం కోసమైతే నేను పిసినారిగా బతుకుతున్నానో.. ఆ కుటుంబంలో ఏ ఒక్కరికీ తమ ప్రాణాలకంటే నేను ఎక్కువ కాదని అర్థమయ్యేలా ఆయన చేశాడు. దాంతో అప్పటినుంచి 'ఎవరికెవరూ లేరు' అన్నమాటలనే తారకమంత్రంగా భావిస్తూ బతుకుతున్నాను" అని నవకుబేరుడు తన కథ వినిపించాడు.

మాలతి జాతకం నిజమైంది. చక్రవర్తి అయిన భూపాలదేవుడే ఆమెకు భర్తగా లభించాడు. అదనంగా లభించిన జయంతరాజ్యాన్ని భూపాలదేవుడు తన మిత్రులిద్దరికీ బహుమానంగా సమర్పించాడు. ఉత్తమురాలైన మరో స్త్రీని పెళ్లాడి దేవశర్మ రాజయ్యాడు. నవకుబేరుడు అతనికి మంత్రిగా స్థిరపడ్డాడు. ఉత్తములైన స్త్రీలవల్లనే ఈ లోకంలో ధర్మం ఇంకా నిలబడుతున్నదని సందేశమిచ్చి.. భట్టి విక్రమార్కులు ఉజ్జయినికి ప్రయాణమయ్యారు.

# చిన్న సైకిల్



చింటూ చిన్న సైకిల్ కావాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ వాళ్ల నాన్న చిన్న సైకిల్ కొనివ్వకపోగా చివాట్లు పెట్టేవారు.'చిన్నోడు అడుగుతున్నాడు. సైకిల్ కొనివ్వచ్చు కదా!' అని చింటూ వాళ్ళ అమ్మ అంటే.. 'వాడు ఇంకా చిన్నవాడే కదా! వాడికప్పుడే సైకిల్ ఎందుకూ..? నువ్వూ వాడికి వంత పాడతావు' అని కసురుకునేవారు.'చిన్నప్పుడే కదండీ, చిన్న సైకిల్ తొక్కేది! పెద్దయితే పెద్ద సైకిలో, పెద్ద మోటార్ సైకిల్‌నో నడుపుతాడు' అని చింటూ వాళ్ళ అమ్మ అనేది.'ఆహా! నడుపుతాడు పెద్ద సైకిల్, పెద్ద మోటార్ సైకిల్' అని వెటకారంగా అనేవాడు చింటూ వాళ్ళ నాన్న.

ఆదివారం నాడు చింటూ ఇంట్లో ఉన్న పెద్ద సైకిల్ తీసుకుని, ఊరి పొలిమేరవైపు తోసుకొని వెళ్ళసాగాడు. అంతలోనే తోటి స్నేహితులు చిన్న సైకిల్ మీద 'రరు రరు' మంటూ దూసుకుని, చింటూని దాటుకొని, వెళ్ల సాగారు.చింటూ చిన్నబోయి పెడల్ మీద కాలు వేశాడు. అంతే సైకిల్ చైన్ ఊడిపోయింది! చింటూ ఎంత ప్రయత్నించినప్పటికీ, చైను పెట్టడం కుదరడం లేదు చింటూ చేతులకంతా నల్లగా ఆయిల్ మరకలు అంటుకున్నాయి.

ఇంతలో విజరు అనే కుర్రాడు వచ్చాడు చింటూని ఏమైందని అడిగి, సైకిల్ స్టాండ్ వేసి చిన్న కట్టెపుల్ల సహాయంతో చిటికెలో చైన్ పెట్టేశాడు. అప్పుడు చింటూకి వాళ్ళ నాన్న కారు డ్రైవర్ కావడం కారుకు స్వయంగా తనే టైర్లు మార్చుకోవడం, కారును రిపేరు చేసుకోవడం కళ్ళ ముందు కదలాడింది. నెమ్మదిగా పెద్ద సైకిల్ తోసుకొని, ఇంటికి వచ్చి, జాగ్రత్తగా సైకిల్ స్టాండ్ వేసి, శు భ్రంగా తుడవ సాగాడు.'చూశారా! చింటూ పెద్ద సైకిల్ ఎంత పందులాగా ఉంచుకుంటున్నాడో' అంది చింటూ వాళ్ళ అమ్మ. 'అవునవును' అని చిరునవ్వు నవ్వాడు చింటూ వాళ్ళనాన్న.'నాన్న గేర్ కేస్ అంటే ఏంటి?' అని ఆరాగా అడిగాడు చింటూ. వెంటనే వాళ్లనాన్న సైకిల్ దగ్గరకొచ్చి, గేర్ కేసును చూపించారు. 'మరి మడ్గర్ అంటే?' అని మళ్ళీ అడిగాడు చింటూ. తండ్రి చూపించారు. అలాగే సైకిల్లో అన్ని భాగాలను, వస్తువులను చింటూ వాళ్ళ నాన్నను అడిగి మరీ తెలుసుకున్నాడు. వాళ్ళ నాన్న కూడా విసుక్కోకుండా వివరంగా చెప్పారు.ఆ రోజు సంక్రాంతి పండుగ. పొద్దునే చింటూని వాళ్ళ నాన్న పిలిచి 'ఇదిగో' అంటూ కీ చైన్ ఇచ్చారు.

'దేనిది నాన్న!' అంటూ ఆశ్చర్యంగా అడిగాడు చింటూ. 'నీ చిన్న సైకిల్‌ది.' అన్నారు వాళ్ళ నాన్న. 'నిజమా!' అని చింటూ ఎగిరి గంతేశాడు. 'నిజమే చింటూ నీకు ఇప్పుడు సైకిల్ తొక్కడమే కాదు, సైకిల్‌ను శుభ్రంగా ఉంచుకోవడం, జాగ్రత్తగా వాడుకోవడం కూడా వచ్చింది. మనిషికి ఏదైనా గాయమైతే డాక్టర్ దగ్గరికి వెళ్లే లోపలే ప్రథమ చికిత్సగా గాయాన్ని కడిగి, పసుపు రాయడం, గాయం తీవ్రతను బట్టి కట్టు కట్టడం చేయాలి. అలాగే సైకిల్‌కు ఎప్పుడైనా, ఏదైనా పోయినా మనం బాగు చేసుకునేలా ఉండాలి. ఆ నేర్పు నీకిప్పుడు వచ్చింది. అందుకే ఇప్పుడు నీకు చిన్న సైకిల్ కొనిచ్చాను' అని అసలు విషయం చెప్పారు చింటూ వాళ్ళ నాన్న.

# ఉత్తమ పొదుపు

**రామాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో రాము ఐదో తరగతి చదువుతున్నాడు. ఆ రోజు ప్రధానోపాధ్యాయులు ప్రార్థనా సమావేశంలో "చూడండి పిల్లలూ! మన దేశ రక్షణ కోసం కాశ్మీర్ సరిహద్దుల్లో, చలిని లెక్క చేయక, సుఖాన్నీ వదిలేసి, అయిన వాళ్లందరికీ దూరంగా ఉంటూ మన దేశాన్ని కాపలా కాస్తున్న మన సైనికులను ముష్కరులు నిర్ధాక్షిణ్యంగా, నిష్కారణంగా హతమార్చారు. వారి ఆత్మ శాంతి కోసం మనం ఒక్క నిముషం మౌనం పాటిద్దాం." అని మౌన ప్రార్థన అందరి చేతా చేయించారు.**



"పిల్లలూ! మీరు ఒక పది రోజుల పాటు మీ సొంత ఖర్చులు మానుకుని పొదుపు చేసి ఎంత మొత్తాన్నైతే దాచగలరో దాన్ని మన కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు సహాయార్థం పంపుదాం. ఈ రోజు నుంచీ మీరంతా పొదుపు పాటించి ఆ సొమ్ము ఎంతైనా సరే పది రోజులయ్యాక నాకు అందజేస్తే వారి పేర్లు రాసుకుని మీరిచ్చిన సొమ్మును నేను వారి సహాయ నిధికి పంపుతాను. మీకు పొదుపు గూర్చి, మన కోసం ప్రాణత్యాగం చేసిన వారి కుటుంబాలకు సాయం చేయడం అనే సూత్రాన్ని నేర్పించాలనే ఇలా చేయిస్తున్నాను. అంతే కానీ మనం ఇచ్చే పాతికో పరకో వారికి పెద్దగా ఏమీ ఉపయోగ పడదు. అయినా మన వంతు సాయం అందించడం మన ధర్మం." అని చెప్పారు.

రాము ఒక పేద కుటుంబానికి చెందిన వాడు. వాని అమ్మానాన్న గార్లు కూలి చేసి బతుకుతూ రామూను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. రాము ఆలోచించసాగాడు. 'ఎలా పొదుపు చేయాలి? ఏ ఖర్చు మానుకోవాలి' అని తీవ్రంగా ఆలోచించాక మనస్సులో రామూకు ఒక ఆలోచన తళుక్కున మెరిసింది.

ఆ రోజు అమ్మ పాఠశాలకు వచ్చే ముందు తనకు రోజులాగే ఇచ్చిన రెండు రూపాయలు నిక్కరు జేబులో తగిలాయి. రామూ ఉదయం, మధ్యాహ్నం చెరో పూటా ఇంటర్ బెల్‌లో ఆ రూపాయితో ఏదైనా కొనుక్కు తింటాడు. రామూ ఆ రోజు చిరుతిండి ఏమీ కొనుక్కోక ఆ సొమ్మును పుస్తకాల సంచీకి అమ్మ కుట్టిన రహస్య జేబులో దాచాడు. అంతా ఇంటర్‌బెల్‌లో ఏవేవో కొనుక్కు తింటున్నా రాము మాత్రం అటుకేసి వెళ్లలేదు. అంతా రామూకేసి చూస్తూ నవ్వుకున్నారు. "తిండికే లేని వాడు మిఠాయిలేం తింటాడురా పాపం" అని హేళన కూడా చేశారు.

అలా పది రోజులూ అయ్యాయి. ప్రధానోపాధ్యాయులు ప్రార్థన అయ్యాక ఒక కాయితం మీద పేర్లు రాసుకుంటూ పిల్లలు ఇచ్చిన సొమ్ము రాసుకోసాగారు.

అంతా వంద, వందా యాభై, అలా ఇచ్చి పేర్లు రాయించుకుంటున్నారు. చివరగా రామూ వచ్చాడు. తన దోసిటిలోని ఒక రూపాయి బిళ్లలు 20 ప్రధానోపాధ్యాయుని బల్లపై పోశాడు. ఆయన రామూ వేపు చూసి వాటిని లెక్కించి "రామూ! ఇరవై రూపాయలు. ఔనా! అంతేనా?" అని అడిగారు.

"ఔను మాస్టారూ!" అన్నాడు రామూ. తరగతిలో అంతా ఫక్కున నవ్వారు.

ప్రధానోపాధ్యాయులు "హుష్" అని వారిని హెచ్చరించి, "రామూ ఈ 20 రూపాయలనెలా దాచావు?" అని అడిగారు.

"మాస్టారూ! మా అమ్మ రోజూ నాకు రెండు రూపాయలు ఔట్‌బెల్‌లో పిప్పరమెంట్లు కొనుక్కోడానికి ఇస్తుంది. ఈ పది రోజులూ నేను ఏమీ కొనకుండా దాచిన 20 రూపాయలు ఇవి." అని చేతులు కట్టుకుని చెప్పాడు.

ప్రధానోపాధ్యాయులు "పిల్లలూ! మీరంతా ఎలా ఇంతింత సొమ్ము నాకు ఇచ్చారు?" అని అడిగారు.

దానికి పిల్లలూ చాలా గర్వంగా "మా నాన్నగారిని అడిగాము, అమ్మను అడిగాము, మా తాత ఇచ్చారు. అవ్వ ఇచ్చింది" అంటూ చెప్పారు.

ప్రధానోపాధ్యాయులు "బాగుంది. ఐతే రామూ స్వయంగా తాను తినే పిప్పరమెంట్లు కొనుక్కోడం ఆపేసి పొదుపు చేసి, ఎవ్వరినీ అడక్కుండా దాచిన 20 రూపాయలు నిజమైన దానం సొమ్ము. మీరంతా ఇచ్చినది ఎక్కువ సొమ్మైనా అది అరువులా అడిగి తెచ్చినదే కానీ మీరు పొదుపు చేసినది కాదు. రామూ ఇచ్చినదే నిజమైన దానం. అదే ఉత్తమ లక్షణం. 'గంగిగోవుపాలు గరిటెడైనను చాలు' అన్నట్లు స్వయంగా పొదుపు చేసి ఇవ్వడంలోని ఆనందం ఇతరులను అడిగి ఇవ్వడంలో లేదని తెలుసుకోండి." అంటూ రామూ భుజం తట్టి అభినందించి చప్పట్లు చరిచారు. అంతా తలలు వంచుకున్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శుక్రవారం 20 జూన్ 2025

# బ్లాక్ డ్రెస్‌లో స్కిన్ షోతో అదరగొట్టింది

హిందీ ప్రేక్షకులను బుల్లి తెర మరియు వెండి తెర ద్వారా అలరించిన ముద్దుగుమ్మ మృనాల్ ఠాకూర్. ఈ అమ్మడు తెలుగు లో చేసిన ఒకే ఒక్క సినిమా సీతారామం. మొదటి సినిమాతోనే స్టార్ స్టేటస్ ను దక్కించుకున్న ముద్దుగుమ్మ మృనాల్ ప్రస్తుతం చేస్తున్న అందాల ఆరబోత జాతరకు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. సీతారామం సినిమాలో అందాల ఆరబోతతో అదరగొట్టిన ముద్దుగుమ్మ మృనాల్ ఠాకూర్ ఆ తర్వాత అందరు సర్ ప్రైజ్ అయ్యే విధంగా సోషల్ మీడియాలో అందాల విందు చేస్తూ ఆశ్చర్య పర్చుతోంది. ఈ అమ్మడి యొక్క స్కిన్ షో ఈ మధ్య కాలంలో రెగ్యులర్‌గా చూస్తూనే ఉన్నాం. తాజాగా మరోసారి ఇలా బ్లాక్ డ్రెస్‌లో క్లీ వేజ్ షో చేస్తూ.. టాప్ లెస్ అందాల విందు చేసి ప్రతి ఒక్కరిని కూడా సర్ ప్రైజ్ చేసింది. ఈ రేంజ్ లో అందాల ఆరబోస్తున్న మృణాల్ ను చూసి చాలా మంది సీతారామంలోని సీత ఈమెనే అన్నట్టు కొందరు పెదవి విరుస్తున్నారు. ఈ రేంజ్‌లో అందాల విందు చేసినా కూడా మృణాల్ ను ఇష్టపడుతున్న వారు చాలా మంది ఉన్నారు. తెలుగులో రెండవ సినిమాను మృణాల్ ఇప్పటికే కమిట్ అయ్యింది. నాని హీరోగా రూపొందుతున్న ఆ సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చింది. ముందు ముందు ఈ అమ్మడి యొక్క అందాలను మరింతగా అభిమానులకు చూపించేందుకు గాను వెండి తెరపై ఈ రేంజ్ స్కిన్ షో చేయడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆకట్టుకునే ఈ అమ్మడి యొక్క స్కిన్ షో ను సోషల్ మీడియాలో ఎంత చూసినా కూడా కన్నుల విందు అన్నట్లుగానే ఉంటుంది అనడంలో సందేహం లేదు.



## ప్రభాస్- బన్ని మధ్యలోకి సల్మాన్ దూరాడు!



అర్జున్ రెడ్డి , కబీర్ సింగ్ చిత్రాలతో సంచలనాలు సృష్టించిన సందీప్ రెడ్డి వంగా రణబీర్ కపూర్ తాజా చిత్రం యానిమల్‌తో హ్యాట్రిక్ విజయాన్ని అందుకున్నాడు. తదుపరి ప్రభాస్ కథానాయకుడిగా స్పిరిట్ అనే పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కించనున్నాడు. తాజాగా ఫిల్మ్‌ఫేర్ లోని ఓ కథనం ప్రకారం.. ఒక డార్క్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ కోసం సల్మాన్ ఖాన్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. నిజానికి సందీప్ వంగ తదుపరి అల్లు అర్జున్, ప్రభాస్‌లతో సినిమాలు చేయాల్సి ఉంది. చిరంజీవి, షారుఖ్‌ఖాన్ వంటి పెద్ద స్టార్‌లతో కలిసి పనిచేయాలనే కోరికను వ్యక్తం చేసాడు. మహేష్ తో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ పైనా ఆలోచిస్తున్నాడని సమాచారం. కానీ ఇంతలోనే సల్మాన్ భాయ్ తో డార్క్ థ్రిల్లర్ తీయాలనుకోవడం ఆశ్చర్యపరుస్తోంది. ప్రభాస్- బన్ని మధ్యలోకి సల్మాన్ దూరాడు! అని కూడా అర్థమవుతోంది. అయితే సందీప్ లైనప్‌లో ఎవరితో ముందుగా సినిమా ప్రారంభమవుతుంది? అన్నది ఆసక్తిగా మారింది. సందీప్ వంగా కోసం టాలీవుడ్ అగ్రహీరోలంతా ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్నారు. చిరంజీవి-చరణ్ కూడా అతడితో పని చేయాలని ఎంతో ఆసక్తిగా ఉన్నారని గుసగుసలు వినిపించాయి. అయితే ఎవరికి ముందుగా అవకాశం దక్కుతుంది? అన్నది సస్పెన్స్ గా మారింది. తదుపరి సల్మాన్ ఖాన్ ఓ భారీ చిత్రం కోసం సన్నాహకాల్లో ఉన్నారు. కరణ్ జోహార్‌తో కలిసి విష్ణువర్ధన్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ యాక్షన్ చిత్రం చేయనున్నాడు. ఈ చిత్రం నిజ కథ నుండి ప్రేరణ పొంది రూపొందిస్తున్నది. సల్మాన్ ఖాన్ పారామిలటరీ అధికారి పాత్రలో కనిపిస్తాడు. 2025లో క్రిస్మస్ వారాంతంలో పెద్ద స్క్రీన్‌పై విడుదల చేయాలనే ఉద్దేశ్యంతో నవంబర్ 2026లో చిత్రీకరణ ప్రారంభించాలని ప్రాథమిక ప్రణాళిక ఉంది.

## డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో సరికొత్త సిరీస్




అపార్ట్మెంట్ వాతావరణంలో సరదా సరదాగా జరిగే హైడ్ అండ్ సీక్ గేమ్ లాంటి సిట్-కామ్ సిరీస్ "మిస్ పర్ఫెక్ట్". డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమ్ అవుతున్న ఈ సిరీస్ డిస్కషన్ పాయింట్ అయింది. మన కథే తెరకెక్కిందా అనిపించేంత సహజంగా.. హాయిగా నవ్వుకునేలా ఉండడం, కొంచెం ఆలోచింపచేయడం - "మిస్ పర్ఫెక్ట్" అంతగా నచ్చడానికి కారణం. చుట్టుపక్కల ఫ్లాట్స్ లో వుండే రకరకాల మనుషులు, పని అమ్మాయి, చిన్న చిన్న విషయాలకి చిలవలు పలవలు కలిపి మాట్లాడుకునే మనుషులు, టైం పాస్ చేసేవాళ్ళు.. అందరూ మన చుట్టూ తిరిగే పాత్రలే.. మనకి పరిచయమైన జనాలతో రకరకాల పాత్రలతో ఈ సిరీస్ ని లైవ్లీ గా ప్లాన్ చేశారు యువ దర్శకుడు విశ్వక్ ఖండేరావ్. రహస్యాలు, ద్వంద్వ జీవితాలు, రెండో అవకాశాల చుట్టూ తిరిగే కథ ఇది. ప్రతి ఒక్కరి పర్సనల్, ప్రొఫెషనల్ స్ట్రగుల్ లో సున్నితమైన అంశాలను చూపించడం ఈ సిరీస్ ప్రత్యేకత. ఒకరి ప్రవర్తన చుట్టుపక్కల మనుషుల మీద ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుందో చెప్పి లైటర్ వీన్ స్టోరీ "మిస్ పర్ఫెక్ట్". అందాల రాక్షసి, సోగ్గాడే చిన్నినాయనా, భలే భలే మగాడివోయ్ సినిమాలతో తెలుగువాళ్లకి బాగా దగ్గరైన లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రతో తనలోకి ఒక కొత్త నటిని మనకు పరిచయం చేసింది. ఆమె క్యారెక్టర్ పేరు కూడా లావణ్య. పాత్ర గా లావణ్య కి క్లీనింగ్ అంటే చాలా ఇష్టం. ఏదయినా పర్ఫెక్ట్ గా ఉండాలనుకోవడం ఆమె బలం. దానికోసం రూల్స్ బ్రేక్ చేయడానికైనా ఆమె సిద్ధం. ఏదయినా వస్తువు ఉండాల్సింది ఉండాల్సినట్టు లేకపోతే ఈమెకి చాలా చిరాకు. అలాగే ఈ సిరీస్ లో ప్రతి పాత్రా ముఖ్యమైనదే. హర్ష వర్ధన్, ఝాన్సీ, మహేష్ విట్టా , అభిజీత్, అభిజ్ఞ, హర్ష్ రోషన్, సునయన, రూప లక్ష్మి, కేశవ్ దీపక్, మాణిక్ రెడ్డి మిగతా పాత్రల్లో మెరిశారు. ఇది ఓ ప్రత్యేకమైన కథ. మన చుట్టూ కనిపించే మనుషులతో అల్లిన కథ. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో "మిస్ పర్ఫెక్ట్" స్ట్రీమ్ అవుతోంది. తప్పక చూడండి. "మిస్ పర్ఫెక్ట్ " ని "డిస్నీ ప్ల


# స్టార్ హోటల్ లాంజ్‌లో పిచ్చిలేపుతున్న క్యాట్ ఉమెన్?



2004లో విడుదలైన హాలీ బెర్రీ 'క్యాట్ ఉమెన్' హాలీవుడ్ లో ఒక సంచలనం. ఆ తర్వాత ఇదే తరహా పాత్రలతో పలు ఆంగ్ల చిత్రాలు విడుదలయ్యాయి. కానీ హాలీ బెర్రీ అద్భుత నటన ముందు ఎవరైనా దిగదుడుపే. అచ్చం పిల్లిలాగా ప్రవర్తించడం గోడలెక్కడం గెంతడం మ్యావ్ అంటూ విరుచుకుపడడం సహా ప్రతిదీ ఉత్కంఠను కలిగిస్తాయి. ఇలాంటి ప్రయోగాత్మక సినిమాల వెల్లువ మునుముందు భారతదేశంలోను సాధ్యమేనని అభిమానులు ఆశిస్తున్నారు. రొటీనిటీని జయించిన తెలుగు సినిమా పోకడ దీనికి భరోసాని కల్పిస్తోంది. .ఒకవేళ భారతదేశం నుంచి క్యాట్ ఉమెన్ గా నటించాల్సి వస్తే ఏ హీరోయిన్ సూటబుల్? అనేదానికి ఇదిగో ఇక్కడ సమాధానం లభించింది. 40 ఏళ్ల ప్రియాంక చోప్రా తాజా ఫోటోషూట్ వీక్షించాక వన్ అండ్ ఓన్లీ ఇండియాస్ క్యాట్ ఉమెన్ పీసీ అంటూ పొగిడేయకుండా ఉండలేం.వైట్ థై స్లిట్ గౌను నెక్ లైన్ తో పీసీ తాజా ఫోటోషూట్ వైరల్ అవుతోంది. ప్రియాంక అచ్చంగా క్యాట్ ఉమెన్ ని తలపిస్తోంది. పిల్లి చెవుల మాదిరిగా తన హెయిర్ ని డిజైన్ చేసిన తీరు ఎంతో ఆకట్టుకుంది. ప్రతిసారీ ఫోటోషూట్ల పరంగా ప్రయోగాలు చేసేందుకు వెనకాడని అమెరికా కోడలు ప్రియాంక ఈసారి కూడా దుమారం రేపిందని చెప్పాలి.ఇంతకీ పీసీ ఎక్కడ ఉంది? అంటే... ప్రియాంక చోప్రా జెండాయాతో రోమ్ (ఇటలీ) నగరంలో కనిపించింది. పాపులర్ హోటల్ ప్రారంభోత్సవానికి పలువురు సెలబ్రిటీలతో కలిసి హాజరైంది. ఇక్కడ తెల్లటి రంగు డిజైనర్ దుస్తుల్లో అద్భుతంగా కనిపించింది! హాలీవుడ్ స్టార్ జెండయా సహా ఇతర సభ్యులతో కలిసి పీసీ రెడ్ కార్పెట్ పై కనిపించింది. తనను చూడగానే క్యాట్ ఉమెన్ హాలీ బెర్రీ.. అలాగే 2020లో అరియానా గ్రాండే ను తలపించేలా రెండు పోనీటెయిల్స్ తో తన జుట్టును డిజైన్ చేయించింది. తెల్లటి బూట్లతో కంప్లీట్ రూపాన్ని ప్రదర్శించింది. ఆమె దుస్తులకు సంబంధించిన అనేక వీడియోలు ఫోటోలు అభిమానుల పేజీలలో అప్ లోడ్ అవుతున్నాయి. ప్రియాంక చోప్రా తెల్లటి స్లిట్ గౌనులో నెక్టెస్ట్తో సెక్సీయెస్ట్ క్యాట్ వుమన్ లాగా ఉంది అంటూ ప్రశంసలు కురుస్తున్నాయి.



# తేజస్వి.. హీటెక్కించే గ్లామర్ ట్రీట్



సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ తేజస్వి మదివాడ. మొదటి సినిమాలో సమంత చెల్లెలుగా నటించిన ఈ అమ్మడు 2 3 సన్నివేశాలకే పరిమితం అయ్యింది. తరువాత హీరోయిన్ ఫ్రెండ్ పాత్రలలో రాణిస్తూ ఆర్జీవీ ఐస్ క్రీమ్ మూవీతో హీరోయిన్ అయ్యింది. ఈ మూవీలో తేజస్వి అందాలని ఏ రేంజ్ లో చూపించాలో ఆర్జీవీ అన్ని విధాలుగా ఆవిష్కరించాడు. దీంతో ఒక్కసారిగా ఈ బ్యూటీకి హీరోయిన్ రేంజ్ ఫాలోయింగ్ వచ్చేసింది.అదే స్పీడ్ లో వరుస అవకాశాలు అందుకుంటూ కేరింత సినిమాలో ఒక హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా సూపర్ సక్సెస్ అయ్యింది. ఆ తరువాత వెనక్కి తిరిగి చూసుకునే ఛాన్స్ లేకుండా క్రేజీ అవకాశాలు సొంతం చేసుకుంది. జతకలిసే సినిమాలో మరల హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా కూడా హిట్ అయ్యింది. అలాగే రోజులు మారాయి చిత్రంలో ఒక హీరోయిన్ గా నటించింది.అయితే తేజస్వి మదివాడ హీరోయిన్ ఫీచర్స్ తో ఉన్న టాలీవుడ్ దర్శకులు మాత్రం ఎక్కువగా ఆమెని సపోర్టింగ్ రోల్స్ మాత్రమే ఇచ్చారు. బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్లి వచ్చిన తర్వాత కేవలం హీరోయిన్ గా చేయడానికి మాత్రమే తేజస్వి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది.చివరిగా ఆమె నుంచి కమిట్మెంట్ అనే మూవీ వచ్చింది. సినిమాలలో అవకాశాలు తక్కువగా ఉన్న గ్లామర్ షో విషయంలో టాలీవుడ్ హీరోయిన్స్ కి తీసిపోని విధంగా హాట్ హాట్ ఫోటోలతో సందడి చేస్తూ ఉంటుంది.ఈ నేపథ్యంలో ఇన్ స్టాగ్రామ్ లో తేజస్వికి మంచి ఫాలోయింగ్ కూడా ఉంది. రెగ్యులర్ గా ఈ అమ్మడు హాట్ ఫోటోలతో తనని తాను షోకేస్ చేసుకుంటూ ఉంటుంది. తాజాగా మరోసారి ఇన్ స్టాగ్రామ్ లో సెగలు రేపే అందాల ప్రదర్శనతో కుర్రకారుకి చెమటలు పట్టిస్తోంది. డార్క్ గ్రీన్ కలర్ స్కర్ట్ వేసుకొని రొమాంటిక్ గా కూర్చొని చూపులతోనే వలపుల బాణాలు విసురుతోంది. ఆమె ఆ చూపులకి ఎలాంటి వాడైనా దాసోహం అయిపోతాడు. ఇక థైస్ అందాలని నిండుగా చూపిస్తూ ఎద అందాలు పక్క నుంచి వయ్యారంగా ఆవిష్కరిస్తూ ఉంటే తేజస్వి అందం మరింత నిగారింపుతో వెలిగిపోతోంది. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంత అందం ఉన్న తేజస్విని హీరోయిన్ గా చూపించలేకపోవడం టాలీవుడ్ దురదృష్టం అనే మాట నెటిజన్ల నుంచి వినిపిస్తోంది.

Printed, Published and Owned by AMULYA PUBLICATION & PRINTERS GRAPHICS HNO 2-19/1, DHARMASAGAR, Thatikayala,Hanumakonda, WARANGAL DIST , Telangana, 506151,Warangal, Telangana, 506151, and Published from H.NO: 2-55/5, Izzath Nagar, WS Colony, Near Ramalayam Temple, Kondapur, Serilingampally, Rangareddy 500084, Telangana State. Editor : Taili Ramakrishna Cell: 8008836669. RNI NO TGTEL/25/A1015.